

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
1
12 పేజీలు , సోమవారం | డిసెంబర్ 04, 2023 | www.navatelangana.com

ముచ్చటగా మూడవసారి విజయం అందుకున్న గాంధీ

4 41.142 ఓట్ల మెజార్టీతో సమీప అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ పై గెలుపు



వివరాలు 5లో

వికలాంగులను మానవత్వంతో ఆదరించాలి

హెల్పింగ్ హార్ట్ సొసైటీ అధ్యక్షులు తూటే విజయ్ కుమార్



వివరాలు 5లో



హైదరాబాద్-మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో


కారు జోరు

- ఐదు నియోజకవర్గాల్లోనూ విజయం
- ముగ్గరు సిట్టింగ్, ఇద్దరు కొత్త ఎమ్మెల్యేలు
- కాంగ్రెస్ పరాజయం.. ప్రభావం చూపని నేతలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలి వీచినా.. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మాత్రం 'కారు' జోరే కొనసాగింది. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థులే విజయం సాధించారు. జిల్లాలోని మూడు నియోజక వర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు విజయం సాధించగా.. మల్కాజిగిరి, ఉప్పల్‌లో మాత్రం కొత్త అభ్యర్థులు గెలుపొందారు. మల్కాజిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఓటమి పాలయ్యారు. నాలుగు నియోజకవర్గాల్లో బీజేపీ, కూకట్‌పల్లిలో జనసేన పోటీ చేసినా అంతగా ప్రభావం చూపలేదు. మంత్రి మల్లారెడ్డి, ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి ఇద్దరూ మొదటి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు ఆధిక్యంలో కొనసాగుతూ వచ్చారు. ఉప్పల్‌లో మొదటి రౌండ్ నుంచి మధ్య వరకు కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగినా.. చివరి రౌండ్లలో బీఆర్ఎస్ లీడ్‌లోకి వచ్చింది. కుత్బుల్లాపూర్‌లో త్రిముఖ పోటీ కొనసాగింది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు పోటీ పడగా, సిట్టింగ్ ఎమ్మెల్యే విజయం సాధించారు.కూకట్‌పల్లిలోబీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ప్రధాన పోటీనడిచింది. చివరికి సిట్టింగ్ ఎమ్మెల్యేనే గెలుపొందారు.


కాంగ్రెస్ పరాజయం : జిల్లాలో కాంగ్రెస్ పరాజయం పాలైంది. రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలి వీస్తుంటే ఇక్కడ కూడా కాంగ్రెస్‌కు సీట్లు వస్తాయని అందరూ భావించారు. కానీ జిల్లా ఓటర్లు అనూహ్య తీర్పునిచ్చారు. జిల్లాలోని ఐదు నియోజవకర్గాల్లోనూ బీఆర్ఎస్



మిగతాది 2లో

గ్రేటర్‌లో కారు హవా..!

- ప్రభావం చూపని కాంగ్రెస్
- పదిలంగా ఎంఐఎం కోటా
- పలు స్థానాల్లో బీజేపీ గట్టి పోటీ



వివరాలు 12లో

గ్రేటర్‌లో కొత్త అభ్యర్థుల గెలుపు

- ముగ్గురూ బీఆర్ఎస్ వారే..

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఏండ్ల అనుభవం ఉన్నవారే ఈ ఎన్నికల్లో చాలా మంది ఓటమిపాలయ్యారు. మరికొందరు సీనియర్ నాయకులు తీవ్ర పోటీని ఎదుర్కోగా.. మరికొందరు స్వల్ప ఆధిక్యంతో గెలుపొందారు. మరి కొంత మంది సీనియర్లు స్వల్ప ఓట్లతో ఓటమి పాలయ్యారు. ఈ తరుణంలో గ్రేటర్ హైదరాబాద్‌లో ముగ్గురు కొత్త వారు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. కంటోన్మెంట్ నుంచి లాస్యనంది, మల్కాజిగిరి నుంచి మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఉప్పల్ నుంచి బండారి లక్ష్మారెడ్డి కొత్తగా విజయం సాధించారు. వీరంతా బీఆర్ఎస్ పార్టీ కావడం విశేషం. ఈ ముగ్గురూ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచే వచ్చారు. లాస్య నందిత దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు. కంటోన్మెంట్ నుంచి బీఆర్ఎస్ తరుపున పోటీ చేసి గెలుపొందారు. మర్రిరాజశేఖర్ రెడ్డి మాజీమంత్రి చామకూర మల్లా రెడ్డి అల్లుడు. గతంలో మల్కాజిగిరి లోక్‌సభ నుంచి పోటీ రేవంత్‌రెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. ఈయన కూడా బీఆర్ఎస్ నుంచే బరిలో నిలిచి గెలుపొందారు. బండారు లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి తమ్ముడు. ఈయన చాలా కాలంగా బీఆర్ఎస్‌లో కొనసాగుతూ.. అదే పార్టీ నుంచి ఉప్పల్ లో బరిలో నిలిచి గెలుపొందారు. వీరు ముగ్గురూ అసెంబ్లీలో అధ్యక్షా.. అంటూ తమ వాణి వినిపించనున్నారు. నియోజవర్గం అభివృద్ధి, సమస్యలపై అసెంబ్లీలో మొదటి సారి మాట్లాడనున్నారు.



ఈ గెలుపు ప్రజలందరిది

- బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఈ గెలుపు ప్రజలందరిదని బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఫలితాల అనంతరం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. క్లిష్ట పరిస్థితుల్లో కూడా పోటీ పడి సునాయసంగా విజయం సాధించినట్టు పేర్కొన్నారు. తన సేవా కార్యక్రమాలను ప్రజలు గుర్తించారని, ఈ గెలుపు మరింత బాధ్యతను పెంచిందన్నారు. భవిష్యత్‌లో మరింత ఉత్సాహంతో ముందుకెళ్తూ పని చేస్తానని తెలిపారు. కొండను ఢీకొని విజయం సాధించినట్టు చెప్పారు. తన గెలుపునకు కృషి చేసిన వారందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అద్భుత విజయం సంతృప్తిని ఇచ్చిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.

2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

సోమవారం | డిసెంబర్ 04, 2023 | www.navatelangana.com

హ్యాట్రీక్ విజయం సాధించిన మాగంటి గోపీనాథ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి 16,500 మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. బీఆర్ఎస్‌కు 80,338 ఓట్లు పోలైనవి. కాంగ్రెస్‌కు 63,838 ఓట్లు పోలైనవి 16,500 మెజార్టీ ఓట్లతో గెలిచి అధికారి చేతులతో సర్టిఫికెట్ తీసుకున్నారు. 2018లో బీఆర్ఎస్ పార్టీ నుండి 16,005 ఓట్లతో గెలవడం జరిగింది. ఎంతమంది వ్యతిరేకించి ఓడించాలని చూసినప్పటికీ, మాగంటి గోపీనాథ్ ప్రజలకు చేసిన మేలును మరిచిపోకుండా నియోజకవర్గ ప్రజలు ఆదరించారు. ముఖ్యంగా మైనార్టీ వారు ఎంఐఎం పోటీలో ఉన్నప్పటికీ, కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్ మైనార్టీ అభ్యర్థి అయినప్పటికీ



ముస్లీం ఓటర్లు మాత్రం అత్యధిక శాతం మాగంటి గోపీనాథ్‌ను ఆదరించి ఓట్లు వేయడం జరిగింది. ఈ సందర్భంగా మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ ముస్లీం మైనార్టీ ఓటర్లకు, క్రైస్తవ ఓటర్లకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

నియోజకవర్గంలో విజయోత్సవ సంబరాలు



నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఘన విజయం సాధించడంపై యువ నాయకులు సాయి గౌడ్ నియోజకవర్గంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు. అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. రెట్టింపు ఉత్సాహంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

కాలుష్యకారకమైన ప్లాస్టిక్‌కు స్వస్తీ చెప్పండి



టీఎస్‌పీసీబీ ప్రాజెక్ట్ ఆఫీసర్ బీ.నాగేశ్వరరావు

నవతెలంగాణ-ముషీరాబాద్

కాలుష్యకారకమైన ప్లాస్టిక్‌కు స్వస్తీ చెప్పండి - పర్యావరణాన్ని కాపాడండని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (టీఎస్‌పీసీబీ) ప్రాజెక్టు ఆఫీసర్ బీ.నాగేశ్వరరావు అన్నారు. జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం వారు మాట్లాడుతూ 1984లో భోపాల్ దుర్ఘటన డిసెంబర్ 2,3 తేదీలలో జరిగిందని ఆ సందర్భాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 2ను "జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం"గా జరుపుతున్నామని నాగేశ్వరరావు అన్నారు. ప్లాస్టిక్ కాలుష్యం తీవ్ర సమస్యగా పరిణమించిందని, దాని తీవ్రతను గమనించిన యుఎన్ఓ ఈ సంవత్సరాన్ని "బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్" అని పిలుపునిచ్చారని, మనమంతా ప్లాస్టిక్‌ని తిరస్కరించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ప్రస్తుతం వినియోగింపబడిన ఎలక్ట్రానిక్ వస్తువుల నుండి కాలుష్యాన్ని కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వాటిని కాలుష్య రహితంగా ప్రాసెసింగ్ చేయాలని తద్వారా పర్యావరణాన్ని కాపాడుకోగలమన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన హైదరాబాద్ జిందాబాద్ ఉపాధ్యక్షులు నాగిరెడ్డి సంజీవరెడ్డి మాట్లాడుతూ యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీలో నుండి మిథైల్ ఐసో సైనేట్ (ఎంఐసీ) విషవాయువు లీకైన అనంతరం సుమారు 8,000 మంది పైగా చనిపోయారని, కొద్ది రోజుల అనంతరం వేలాది మంది చనిపోయారని, 5 లక్షల మంది క్షతగాత్రులయ్యారని ఆ దుర్ఘటన ప్రపంచంలో కెల్లా అతి పెద్దదని అన్నారు. ఈ దుర్ఘటన నుండి నుండి మనమంతా గుణపాఠాలు తీసుకోవాలని, పర్యావరణ ప్రాధాన్యత గుర్తించాలన్నారు. హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి కె.వీరయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద సమస్యగా కాలుష్యం తయారవుతున్నదని, దాని కారణంగా ప్రపంచంలో ప్రతి సంవత్సరం 95 లక్షల మందికి పైగా చనిపోతున్నారన్నారు. మనదేశంలో 25 లక్షలకు పైగా చనిపోతున్నారని, మొదటి రెండు స్థానాల్లో మనదేశం ఉంటున్నదన్నారు. అందువల్ల ప్రభుత్వాలు, సంస్థలతో పాటు ప్రతి ఒక్కరు మారాలని పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో హైదరాబాద్ జిందాబాద్ ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, నాగేష్ ఉపాధ్యక్షులు రాజమౌళి, సంగీత, హస్మిత, లలిత, మోహన్ నాయుడు, సుకుమార్, మేఘన, శంకర్, బబ్బులు, గోపాల్ పాల్గొన్నారు.

హ్యాట్రీక్ విజయం సాధించిన పద్మారావు

సికింద్రాబాద్ ప్రజలకు కృతజ్ఞతలు పద్మారావు

నవ తెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గం (70) అసెంబ్లీ ఎన్నికల్లో డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ (బీఆర్ఎస్) 78,223 ఓట్లతో 45,240 మెజారిటీతో సమీప అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్‌పై గెలుపొందారు. 2వస్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ఇదం సంతోష్ కుమార్‌కు 32,983 ఓట్లు, మేకల సారంగపాణి (బీజేపీ) ఓట్లు 25,202తో మూడవ స్థానంలో నిలిచారు. నోటాకు 1503 ఓట్లు పడ్డాయి. పద్మరావు రావు మొదటి రౌండ్ నుండి మొదలుపెడితే చివరి రౌండ్ వరకు ప్రతి రౌండ్ లో మెజారిటీ పెరుగుతూనే వచ్చింది.

హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా చరిత్ర సృష్టించిన పద్మరావు

సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా టి.పద్మరావు హ్యాట్రిక్ సాధించి నూతన రికార్డుతో చరిత్ర సృష్టించారు. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో కన్నా ఈ మారు మరింత మెజారిటీ సాధించి ఇటూ సికింద్రాబాద్ అటు



హైదరాబాద్‌లో రికార్డు సృష్టించారు. పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. భారీ ర్యాలీతో అభిమానులు భారీ గజమాలతో ఆయనను సత్కరించారు. కాంగ్రెస్ గాలివీస్తున్న సమయంలో 45,240 మెజారిటీతో గెలిపించిన సికిందాబాద్ ప్రజలకు నా విజయాన్ని అంకితం చేస్తున్నట్లు సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం ధ్రువీకరణ పత్రాన్ని ఎన్నికల అధికారుల సాయంత్రం ఓయూ డీఆర్‌సీ కార్యాలయంలో తీసుకున్న అనంతరం ఎన్నికల కేంద్రం వద్ద మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా భాగోద్వేగానికిలోనై కంటతడి పెట్టుకున్నారు.



ప్రచార సమయంలో యువత, కొత్త ఓటర్లు ఓటేస్తున్నాం, నిన్నే గెలిపిస్తున్నామన్నారని గుర్తు చేశారు. అప్పుడు కొంత అనుమానం కలిగినా నేటి ఫలితాలు సాక్ష్యంగా నిలిచాయన్నారు. నియోజకవర్గంలో ఎవరికి సమస్య వచ్చినా నా కుటుంబ సభ్యులకు సమస్య వచ్చినట్లు భావిస్తానని పేర్కొన్నారు. నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరు, పేరున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నేత సుంకు రాంచందర్ గజమాలతో ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్స్ పాల్గొన్నారు.

ఖైరతాబాద్ గడ్డపై గులాబీ జెండా..

ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి దానం విజయం, నియోజకవర్గ ఓటర్లకు ధన్యవాదాలు



నవతెలంగాణ-బంజారా హిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ విజయం సాధించారు. హెూరా హెూరీగా సాగిన లెక్కింపులో తన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ రెడ్డి పై 22,104 ఓట్లతో ఘన విజయం నమోదు చేశారు. యూసఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో లెక్కింపు ప్రక్రియ ఉదయం



లెక్కింపు ప్రారంభం కాగా సాయంత్రం ఐదు గంటలకు తుది ఫలితం వెలువడింది. మొదటి రెండు రౌండ్లు కాంగ్రెస్ అభ్యర్థి విజయ రెడ్డి ఆధిత్యం ప్రదర్శించగా అనంతరం కొన్ని రౌండ్లలో బీజేపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి స్వల్ప మెజార్టీ ప్రదర్శించారు. అనంతరం ప్రతి రౌండ్ లో దానం ఆధిక్యతను ప్రదర్శిస్తూ విజయాన్ని సొంతం చేసుకున్నారు. 17 వ రౌండ్ కొనసాగుతుండగా లెక్కింపు కేంద్రానికి చేరుకున్న దానం విజయగర్వంతో లోనికి వెళ్లారు. దానం లెక్కింపు కేంద్రం వద్దకు రాగానే జై దానం నినాదాలతో హెూరెత్తించారు. చివరి రెండు రౌండ్ లు ఫలితాలు వెలువడే వరకు అక్కడే ఉన్న దానం ఆర్వో దత్తాత్రేయ నుంచి సర్టిఫికెట్ ను తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ నుంచి అవకాశం ఇవ్వగా నియోజకవర్గ ప్రజలు ఆదరించి తమ ఓట్ల ద్వారా గెలిపించారన్నారు. తన గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా తమ రాజకీయ ప్రత్యర్థి విజయ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విజయ రెడ్డి బరిలో ఉండటంతోనే తాను మరింత కృషి చేయగలిగానని అన్నారు. విజయ రెడ్డిని నమ్ముకున్న వాళ్ళే తీవ్రంగా మోసం చేశారని అలాంటి వారిని నమ్ముకోవద్దు ఆమెకు సూచించారు. విజయ రెడ్డి తనకు రాజకీయ ప్రత్యర్థి మాత్రమేనని, తన కుమార్తె లాంటిదన్నారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానని చెప్పారు.

'నిరంకుశ పాలనపై ప్రజల గెలుపు'

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణలో తొమ్మిదిన్నర నిరంకుశ పాలనపై ప్రజలు గెలిచారని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో సీపీఐ తరపున పోటీ చేసిన రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఘన విజయాన్ని పురస్కరించుకుని ఆదివారం హిమాయత్ నగర్‌లోని మగ్దూంభవన్‌లో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని, పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబురాలు వ్యక్తం చేశారు. విజయోత్సవాలలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.టి.నరసింహ, ఎన్.బాల మల్లేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, ఆందోజు రవీంద్రాచారి, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి, రాష్ట్ర సమితి సభ్యులు బి.వెంకటేశం, పానుగంటి పర్వతాలు, మోటూరి కృష్ణ ప్రసాద్, సిపిఐ నగర నేతలు నెర్లకంటి శ్రీకాంత్, సిపిఐ తాండూరు జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నిరంకుశ పాలనపై ప్రజలు గెలిచారన్నారు.కొత్తగూడెంలో సీపీఐ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు విజయం సాధించడం పట్ల, రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ మిత్రపక్ష పార్టీ కాంగ్రెస్ విజయం సాధించినందుకు హర్షం వ్యక్తం చేశారు.సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల్లో విజయం సాధించేందుకు తీవ్రంగా శ్రమించాయన్నారు. శ్రమకు తగినట్లుగా ప్రజలు ఆశించిన స్థాయిలో తీర్పును ఇచ్చారన్నారు.కొత్తగూడెంలో తమ పార్టీ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయం సాధించడం ద్వారా తమ పార్టీకి ప్రతినిధ్యం లభించిందన్నారు. తమ పార్టీకి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి గౌరవం కల్పించారని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారంలో కొత్తగా ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తామని తెలిపారు.ఈ విజయం స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
సోమవారం | డిసెంబర్ 04, 2023 | www.navatelangana.com

'కాంగ్రెస్ గెలుపు తెలంగాణ ప్రజల విజయం'

సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు ప్రజల విజయమని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్.పి.ఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం అన్నారు.పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ నేతలు గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపానికి పూలమాలలతో నివాళులర్పించారు. కాంగ్రెస్ విజయం పట్ల విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. పురుషోత్తం మాట్లాడుతూ రాష్ట్రం ఇచ్చిన ఏఐసీసీ అధినేత సోనియాగాంధీ రుణం తెలంగాణ ప్రజలు ఈ గెలుపుతో తీర్చుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సుపరిపాలన అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గెలుపునకు ఎల్లవేళలా నిరంతర కృషి చేసిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి పురుషోత్తం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి.ఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర రాజేష్, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

మరోసారి అంబర్‌పేటలో బీఆర్ఎస్ జెండా

రెండోసారి అత్యధిక మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవ తెలంగాణఅంబర్‌పేట

నియోజకవర్గంలో రెండోసారి గులాబీ జెండా రెపరెపలాడింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హవా ఉన్నా అంబర్‌పేట బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాలేరు వెంకటేశ్ అఖండ విజయం సాధించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ఆయన గెలుపునకు శ్రీరామ రక్షగా నిలిచాయి. పథకాల అండదండలతో పటిష్టమైన ప్రణాళికతో కాలేరు మంచి మెజార్టీని పొందారు. ఆదివారం నారాయణగూడలోని రెడ్డి కళాశాలలో జరిగిన ఓట్ల లెక్కింపులో నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2, 77,103 ఓట్లు ఉండగా అందులో 1.45,479 ఓట్లు పోలయ్యాయి. అంటే 52.50 శాతం పోలింగ్ నమోదైంది. ఇందులో బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్ కి 74,418 ఓట్లు పోలవ్వగా, బీజేపీ అభ్యర్థి సి. కృష్ణాయాదవ్ కి 49, 879 ఓట్లు వచ్చాయి. రెండోస్థానంలో కృష్ణాయాదవ్ నిలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి సి.రోహిన్ కుమార్‌రెడ్డి 18004 ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు. నోటాకు 1317 ఓట్లు పోలయ్యాయి. అంటే ఇందులో 1317 మంది ఏ అభ్యర్థి కూడా తమకు నచ్చలేదని నోటాకు ఓటేశారు. 18 మంది స్వతంత్రులకు 2480 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి అన్వరఖాన్‌కు 392 ఓట్లు పడ్డాయి. అయితే మొత్తం 18 రౌండ్లలో మొదటి రౌండ్ నుంచి 14వ రౌండ్ వరకు బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్ ఆధిక్యత కనబరిచారు. 14 రౌండ్ల వరకు 28,255 మెజార్టీ వచ్చింది. అనంతరం 15, 16, 17 రౌండ్లలో మాత్రం (కాచిగూడ డివిజన్) బీజేపీ అభ్యర్థి సి. కృష్ణాయాదవ్ కి మెజార్టీ వచ్చింది. ఈ మూడు రౌండ్లలో ఆయనకు 3717 ఓట్లు కాలేరు వెంకటేశ్ కంటే ఎక్కువ వచ్చాయి. చివరి రౌండ్‌లో కాలేరు కు 32 ఓట్ల ఆధిక్యత రాగా మొత్తం 24,537 ఓట్ల మెజార్టీని పొంది విజయం సాధించారు.

కాంగ్రెస్ విజయం ప్రజల విజయం

తెలంగాణ ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఆదిల్ షరీఫ్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణాలో కాంగ్రెస్ అఖండ విజయం ప్రజల విజయమని తెలంగాణ రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఆదిల్ షరీఫ్ పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధించినందుకు టపాసులు, మిఠాయిలు పంచుకొని సంబురాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో తొమ్మిదిన్నర సంవత్సరాలు నియంత పాలన సాగిందన్నారు. కాంగ్రెస్ గెలుపుతో నియంత పాలనకు చరమగీతం పాడారన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధ్యక్షుడు ఆర్.డి.చంద్ర శేఖర్, ఉపాధ్యక్షుడు ఎం.బి.విజయ్ కుమార్ యాదవ్, ఎల్డీ.పాల్, మల్లేష్ గౌడ్, సయ్యద్ ఇస్లాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూను వీసీ నిర్వీర్యం చేశారు



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ఆత్మగౌరవానికి అహంకారానికి జరిగిన పోరాటంలో విద్యార్థులు, నిరుద్యోగుల కన్నీటి చుక్కలు, విద్యార్థుల ఆవేదనలు విద్యా సంస్థల యొక్క నిర్వీర్యం విశ్వవిద్యాలయం భూకబ్జాల పాపం తాకి కెసిఆర్ ప్రభుత్వము నిరంకుశపాలన చరమగీతం పాడిన తెలంగాణ ప్రజలు విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు. కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణలో బానిస సంకెళ్లు తెంపుకున్న సందర్భంగా ఆనందోత్సవాల్లో విశ్వవిద్యాలయ విద్యార్థులు స్వీట్లు పంపకం కడారి సురేష్, వినీత్ రాఘవ్, అశోక్ నాయక్, సతీష్, గోపి, శ్రీశైలం, కృష్ణ నాగరాజుతో పాటుగా విద్యార్థులు పాల్గొన్నారు. అంతకు ముందు పరిపాలనా భవన్ ఎదుట టపాస్ కాల్చి బీఆర్ ఎస్ ఏజెంట్‌గా వ్యహరించిన వీసీ వెంటనే వెళ్లి పోవాలని కోరారు.

కుటుంబ పాలన నుండి విముక్తి..



నవతెలంగాణ-ఓయూ

ప్రజా ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆదివారం ఓయూలో ఆర్ట్స్ కళాశాల ఎదుట విద్యార్థిని నిరుద్యోగులు సంబురాలు జరుపుకున్నారు. నిజాం నుంచి ఏ విధంగా అయితే తెలంగాణ ప్రజలు విముక్తి పొందారు. ఇవాళ కల్వకుంట్ల కుటుంబం నుంచి తెలంగాణ ప్రజలు విముక్తి పొందిన రోజు ఇది అని దసరా, దీపావళి, ఉగాది, సంక్రాంతి అన్ని పండుగలు జరుపుకుంటే వచ్చేటువంటి సంతోషాన్ని ఈరోజు నిరుద్యోగులుగా మేము జరుపుకుంటున్నాం. ఇది పూర్తిగా తెలంగాణ ప్రజల విజయమన్నారు. కెసిఆర్ చేసినటువంటి తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని, విద్యార్థి నిరుద్యోగులకు నిర్ణయాలు తీసుకుంటుందని ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జాయింట్ సెక్రటరీ ఏపూరి ఉదయ్ కుమార్, టీజీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి ప్రశాంత్, ఓయూ జేఏసీ అధ్యక్షుడు తూమ్ నవీన్ యాదవ్ పాల్గొన్నారు.

కేసీఆర్ నియంత పాలనకు సమాధి

అధికార ప్రతినిధి చనగాని దయాకర్



నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ పార్టీ విజయానికి నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగుల, రైతన్నలు, కృషి ఫలితమే కాంగ్రెస్ విజయామని త్వరలో ఓయూకి ముఖ్యమంత్రిని తీసుకొవస్తామని ప్రజాపాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమాని టీపీసీసీ అధికార ప్రతినిధి, ఉస్మానియా లీడర్ చనగాని దయాకర్ అన్నారు. ఓయూలో బాణ సంచా కాల్చి మిఠాయిలు పంచుకొని బ్యాండ్ మేళంతో నృత్యాలు చేశారు. యూనివర్సిటీ సమస్యలు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో వరంగల్ రవి, బైరు నాగరాజు, ఎన్ ఎస్ యు ఐ ఓయూ అధ్యక్షుడు మెడ శ్రీను, సత్యనారాయణ ప్రజాపతి, ఓయూ లీడర్ నరసింహా, ఈశ్వర్లాల్, నిరుద్యోగ లీడర్ క్రాంతి, శ్రీధర్ రెడ్డి , అశోక్ నాయిక్, అంజి పాల్గొన్నారు.



కాంగ్రెస్ విజయం సాధించినందుకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేపీ మురళీ కృష్ణ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రజల తీర్పుని స్వాగతిస్తున్న..

కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్

నవ తెలంగాణ-ఓయూ

ఈ ఎన్నికల్లో నాకు మద్దతుగా ఓట్లు వేసిన సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూన్న అని సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. తాను ప్రజలు ఇచ్చిన తీర్పుకు స్వాగతిస్తున్న అని ఓడిన కూడా ప్రజల మధ్య ఉంటూ వారికి తన వంతు సేవాలు అందిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని, ప్రతి పథకం అర్హులైన లబ్ధిదారులకు అందేలా చొరవ తీసుకొంట అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు నేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.తన కోసం గత కొంతకాలంగా శ్రమించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

లాస్య నందిత గెలుపు

నవ తెలంగాణ కంటోన్మెంట్



కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత 17,164 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నియోజకవర్గంలో ఈసారి 1,24,064 ఓట్లు రాగ అందులో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితకు 58,911 వేల ఓట్లు కైవసం చేసుకున్నారు. బీజేపీ అభ్యర్థి శ్రీ గణేష్ 41 వేల 757 ఓట్లు దక్కించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గద్దర్ కూతురు వెన్నెలకు 20,826 ఓట్లు వచ్చాయి.



నవ తెలంగాణ – ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ అఖండ విజయం సాధించిన సందర్భంగా అడిక్ మెట్ డివిజన్ దిన్ దయాళ్ నగర్ బస్తీ లో ప్రజలు సంబరాలు జరుపుకున్నారు.

'నియంతృత్వం అంతమై ప్రజాస్వామ్యం ప్రాణం పోసుకోవడం శుభపరిణామం'

ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో నియంతృత్వం అంతమై ప్రజాస్వామ్యం ప్రాణం పోసుకోవడం శుభపరిణామని ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు. ఆదివారం హిమాయత్‌నగర్, లిబర్టీలోని ఆఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అహంకార ధోరణి, నియంత పాలనే ప్రజాగ్రహానికి దారితీసి బీఆర్ఎస్ చిత్తుగా ఓటమి చెందిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు పూర్తి మెజారిటీ సాధించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేతలు రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్కకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అవినీతిని అంతం చేసి ఇచ్చిన 6 గ్యారెంటీలను, వివిధ హామీలను సక్రమంగా అమలు చేసి ప్రజలకు సుపరిపాలన అందించాలని దిడ్డి సుధాకర్ కోరారు. ఈ సమావేశంలో ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, డా.పాండురంగ రావు, రాష్ట్ర నేతలు వినయ్ రెడ్డి, జిల్లోజు హేమ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో భారీ మెజారిటీతో ముఠా గోపాల్ గెలుపు



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వెలువడిన ఫలితాలలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు దిశగా అడుగులు వేయగా ముషీరాబాద్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే అయినటువంటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ నియోజకవర్గంలో తన ప్రత్యర్థి పార్టీలు అయినటువంటి కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్, బీజేపీ అభ్యర్థి పూస రాజులపై అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ముఠాగోపాల్ 75207, ఓట్లతో 37,797 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. నియోజకవర్గంలో 3,01788 ఓటర్లకుగాను 1,52,551 ఓట్లు పోలయ్యాయి. గతంలో కంటే ఓటింగ్ శాతం కాస్త తక్కువగా ఉన్న భారీ మెజారిటీతో ఎమ్మెల్యే ముఠా గోపాల్ గెలుపొందారు. అనూహ్యంగా కొన్ని రౌండ్లలో బీజేపీ అభ్యర్థి పూసరాజు కాంగ్రెస్ అభ్యర్థి పై ఆదిత్యం చూపించగా ఆఖరిలో కాంగ్రెస్, బీజేపీ కంటే ఎక్కువ ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచింది. వరుసగా రెండవసారి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలుపొంది రెండవసారి ఎమ్మెల్యేగా నిలిచారు.

నా గెలుపు సనత్‌నగర్ నియోజకవర్గ ప్రజల విజయం



నవతెలంగాణబేగంపేట్

సనత్ నగర్ నియోజకవర్గంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ తన గెలుపు నియోజకవర్గ ప్రజల గెలుపేనని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలోని కాలేజ్ ఆఫ్ కామర్స్ వద్ద తలసాని శ్రీనివాస యాదవ్ మీడియాతో మాట్లాడారు. తాను గెలిచానన్న ఆనందం కంటే రాష్ట్రంలో అధికారంలోకి రాబోతున్నామనే బాధ అధికంగా ఉందన్నారు. అచంచలమైన విశ్వాసంతో నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు తనను భారీ మెజార్టీతో గెలిపించారు. అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఓట్ల లెక్కింపు ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో ఎనిమిది గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో పాటు మొదటి రౌండ్ కూడా లెక్కింపు జరిగింది. 9:30 కు మొదటి ఫలితం అందగానే కాంగ్రెస్ అభ్యర్థి కోట నీలిమ కౌంటింగ్ నుండి బయటికి వెళ్లిపోయారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ కు రౌండ్ రౌండ్ కు ఆదిక్యం వస్తుండడంతో 12వ రౌండ్‌కు బీజేపీ అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డి కౌంటింగ్ హాల్ నుండి వెళ్లిపోయారు .2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపొందిన తలసాని శ్రీనివాస్ యాదవ్ 30,651 మెజారిటీతో విజయం సాధించారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో ఈసారి బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్41827 అధికంతో గెలుపొందారు. నియోజకవర్గంలో మొత్తం పోలైన ఓట్లు 128263 ఓట్లు ఉండగా అందులో బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు 72557 వచ్చాయి. బీజేపీ అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డికి 30730, కాంగ్రెస్ అభ్యర్థి కోట నీలిమ 22492 వచ్చాయి. నోటకు 1040 వేశారు. బీజేపీ అభ్యర్థిపై బీఆర్ఎస్ అభ్యర్థి తెలసాని శ్రీనివాస్ యాదవ్ గెలుపొందారు. ఎమ్మెల్యేగా తన బాధ్యతలను నిర్వర్తిస్తానని తలసాని తెలిపారు. ప్రింట్, మీడియా సోదరులకు, వివిధ శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రేటర్ హైదరాబా ద్‌లో తమను ప్రజలు ఆదరించడంతో స్పష్టమైన మెజార్టీ సాధించామన్నారు.

గోషామహల్ నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యేగా రాజాసింగ్ గెలుపు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

కోఠి తెలుగు మహిళా విశ్వవిద్యాలయంలో ఆదివారం గోషామహల్ నియోజకవర్గం ఎన్నికల కేంద్రంలో ఓట్లు లెక్కించారు. ఈ ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి నందు కిషోర్ వ్యాస్ (బిలాల్)పై 21457 మెజారిటీతో బీజేపీ అభ్యర్థి రాజాసింగ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గెలుపు ప్రజల గెలుపేనన్నారు. తనకు సహకరించిన ప్రతి కార్యకర్తకు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజాసింగ్‌కు అపార్టీ నాయకులు ప్రేమ్ సింగ్ రాథోడ్, గోవింద్ రాఠి, శైలేందర్ యాదవ్ పార్టీ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల తీర్పు చారిత్రాత్మకం



ఓయూ జేపీసీ చైర్మన్ ఓరుగంటి కృష్ణ, ఎలిమినేటి జంగారెడ్డి ఆధ్వర్యంలో బాయి బాయి కేసీఆర్

నవ తెలంగాణ-ఓయూ

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సాధించడంతో శనివారం ఓయూలో కళాశాల ఎదుట సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థి నాయకులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున గుమిగూడి భారీ ఎత్తున బాణసంచా కాల్చి సంబరాల్లో బై బై కేసీఆర్ అంటూ నినదిస్తూ ప్రజల తీర్పు చారిత్రాత్మకమని కొనియాడారు.ఈ కార్యక్రమం లో ఎలిమినేటి జంగారెడ్డి, ఏసు, వంశీ, సతీశ్ యాదగిరి, బాబు పాల్గొన్నారు.

ఉత్కంఠంగా సాగిన లెక్కింపు..

కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత గెలుపు





నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు వెస్లీ కాలేజీలో ఉత్కంఠంగా ఆదివారం జరిగింది. బరిలో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత బీజేపీ అభ్యర్థి ఎం శ్రీ గణేష్ కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెల గద్దర్ ఉత్కంఠంతో కౌంటింగ్ కేంద్రానికి వచ్చారు. తొలి రౌండులో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య గెలుస్తోందని ఫలితం చెప్పడంతో బీఆర్ఎస్ నాయకుల సందడి ఆనందం పెరిగింది. బీజేపీ అభ్యర్థి మాత్రం చివరి వరకు గెలుస్తాడన్న ఆశతో ఉన్న 17 రౌండ్ వరకు బీఆర్ఎస్ అభ్యర్థికి రౌండ్ రౌండ్ కు మెజార్టీ వస్తుండడం విశేషం మొదటి రౌండ్ లోనే కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెల వెనుకంచి ఉండడంతో తీవ్ర నిర్మిస్తాహానికి గురయ్యారు. పోస్టల్ ఓట్లలో కూడా బీఆర్ఎస్ కే అధికంగా రావడం గమనార్హం . బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత గెలవడంతో ఆశ్రేణుల్లో ఉత్సాహంతో రంగులు జల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు. మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్సీ శ్రీనివాస్ తో పాటు పలువురు సీనియర్ నాయకులు కౌంటింగ్ కేంద్రం వద్ద ఉండి లెక్కింపు పరిశీలించారు. బీజేపీ అభ్యర్థి గణేష్ గెలుస్తాడని ఊహించిన ఫలితాలు తారుమారు కావడంతో బీజేపీ నాయకులు షాక్ గురయ్యారు. అభ్యర్థి వెన్నెల ఓటమిపాలవుతుందని అందరూ ముందు నుండే ఊహించారు . అంతేకాకుండా కాంగ్రెస్ నుండి అనేక మంది సీనియర్లు బరిలో ఉన్న అధిష్టాన వర్గం స్థానికేతరులైన వెన్నెలకు టికెట్ ఇవ్వడంతో ఎన్నికల ముందు అందరూ పార్టీలను జంపు చేశారు. అయితే శ్రీ గణేష్ కు చివరి సమయంలో అధిష్టానం టికెట్ కేటాయించడంతో ఆయనకు బీజేపీ నుండి పోటీ చేస్తున్నట్టు ప్రచారం చేసుకుని కూడా సమయం లేకపోవటం గమనార్హం.

అభివృద్ధి సంక్షేమ పథకాలే అత్యధిక మెజారిటీతో గెలిపించాయి

ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముషీరాబాద్ ప్రజలకు ధన్యవాదాలు

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో తనను గెలిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు . నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్ గెలుపు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలను అత్యధిక మెజారిటీతో గెలిపించాయన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఓటమి బాధ కలిగించిందని తెలిపారు. ఏది ఏమైనా ముషీరాబాద్ ప్రజల కోసం ప్రతిపక్షంలో ఉండి సమస్యల పరిష్కారానికి పోరాడుతామన్నారు అఖండ మెజారిటీతో ఘనవిజయం కట్టబెట్టిన నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎంఐఎందే నాంపల్లి

నవతెలంగాణ- మెహిదీపట్నం



నగరంలో ఎంఐఎం, కాంగ్రెస్ మధ్యన తీవ్ర ఉత్కం ఠ రేపిన నాంపల్లి అసెంబ్లీ సీటును ఎట్టకేలకు ఎంఐఎం కైవసం చేసుకుంది. చివరి వరకు దోబూచులాడిన విజయం చివరకు ఎంఐఎం అభ్యర్థి మాజీ మేయర్ మాజీద్ హుస్సేన్‌ను వరించింది. ప్రారంభంలో ఆధిత్యం కనబరిచిన కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్ ఖాన్ చివరి రౌండలో వెనుకపడడంతో మాజీద్ హుస్సేన్ 4274 ఓట్ల ఆదిక్యంతో ఎట్టకేలకు విజయం సాధించారు.

కార్వాన్‌లో కౌసర్ విజయం

నవతెలంగాణ మెహిదీపట్నం



2023 అసెంబ్లీ ఎన్నికల్లో కార్వాన్ అసెంబ్లీ స్థానాన్ని ఎంఐఎం కైవసం చేసుకుంది. ఎంఐఎం అభ్యర్థి కౌసర్ మహియోద్దీన్ తన సమీప ప్రత్యర్థి బీజేపీకి చెందిన అమర్ సింగ్‌పై 41 986 ఓట్లతో ఘన విజయం సాధించారు. కౌసర్‌కు మొత్తం 83,388 ఓట్ల రాగా, బీజేపీ అభ్యర్థి అమర్ సింగ్ కు 41402 ఓట్లు వచ్చినాయి. బీఆర్ఎస్ ఆభ్యర్థి మిత్ర కృష్ణకు 29194 ఓట్లు వచ్చినాయి.

'గోషామహల్'లో రాజాసింగ్ గెలుపు

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి నందు కిషోర్ వ్యాస్ బిలాల్ పై 21457 మెజారిటీతో బీజేపీ అభ్యర్థి రాజాసింగ్ గెలుపొందారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

సోమవారం | నవంబర్ 04, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌కి పట్టం కట్టిన ప్రజలందరికీ కృతజ్ఞతలు



నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణలో భారీ మెజారిటీగా దూసుకు వెళ్లిన కాంగ్రెస్‌ను అందలం ఎక్కించిన ప్రజానీకానికి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. 2023 ఎలక్షన్‌లో అశేషంగా ప్రజాదరణతో విజయం సాధించిన సందర్భముగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు,ప్రజలు వేల సంఖ్యలలో నిజాంపేట్‌లోని బస్టాప్ అభయ ఆంజనేయ స్వామి గుడి దగ్గర బాణా సంచాలను కాలుస్తూ సంబరాలు చేశారు. అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి ఆనందోత్సవంతో చిందులు వేశారు. అనంతరం కొలన్ శ్రీనివాస్ రెడ్డి, రేవంత్ రెడ్డికి, రాహుల్ గాంధీకి, శుభాకాంక్షలు తెలిపారు.

కుత్బుల్లాపూర్‌లో సీపీఐ విజయోత్సవ సంబరాలు



▸ **సీపీఐ మండల కార్యదర్శి ఉమా మహేష్**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట

శాసనసభ ఫలితాల్లో ఆదివారం వెలువడిన సీపీఐ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు విజయం సాధించడం అభినందనీయమని వారిని గెలిపించిన ప్రజలకు సీపీఐ కృతజ్ఞతలని జగతగిరిగుట్ట, గాజులరామరం, రంగారెడ్డి నగర్, షాపూర్ నగర్ డివిజన్లలో జరిగిన విజయోత్సవ సంబరాల్లో పాల్గొని ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్బు రాజకీయాలో కమ్యూనిస్టులు గెలవడం కష్టమని కానీ నేడు కొత్తగూడెం ప్రజలు కమ్యూనిస్టు పార్టీని 25 వేల మెజారిటీతో గెలిపించడం గొప్ప విషయమని, ఇది రానున్న రోజుల్లో కమ్యూనిస్టులు కూడా గెలుస్తారు అనే అభిప్రాయన్నీ ప్రజలకు తెలియజేశారు. కావున కొత్తగూడెం ప్రజలు ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తే ప్రజలు ఎంతటివారినైనా ఒడిస్తారని కావున కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజల తీర్పును గ్రహించి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిచేయాలని లేకపోతే సీపీఐ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన అసెంబ్లీలో సమస్యలను లేవనెతుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి స్వామి, శ్రీనివాస్, మండల సహాయ కార్యదర్శి రాము, ఏఐటీయూసీ అధ్యక్షుడు హరినాథ్ రావ్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, మాజీ కౌన్సిలర్లు చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ గడ్డపై.. గులాబీ జెండా



▸ **ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్ ఘన విజయం సాధించారు. ఎవరు ఊహించని చరిత్రను తిరగరాస్తూ " రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో ఎవరికీ అందనంత వేగంతో" 22వ రౌండ్‌లో 85,576 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సమీప బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పై ఈ విజయం సాధించారు. కూన శ్రీశైలం గౌడ్ 1,02,423 ఓట్లు ఫెలయ్యాయి. ఇక్కడ కాంగ్రెస్ మూడో స్థానానికి పరిమితమైంది. కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి 1,01,554 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్‌కు 1,87,999 ఓట్లు రావడం విశేషం.

2014 నుండి 2023 వరకు విజయాలే

2014 అసెంబ్లీ ఎన్నికలలో టీడీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.పి వివేకానంద్, అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి పై 39,000 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2018లో ఇప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కె.పి వివేకానంద్, అప్పటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పై 41,500 మెజార్టీతో గెలుపొందారు. అయితే ఈసారి మాత్రం త్రిముఖ పోటీ ఉంటుందను కున్నప్పటికీ ప్రతి రౌండ్-రౌండ్‌కు మెజార్టీ పెంచుకుంటూ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పై 85,576 భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని సాధించారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికలలో కుత్బుల్లాపూర్ గడ్డ పైన గులాబీ జెండా ఎగరవేశారు.



కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్ 2023 అసెంబ్లీ ఎన్నికలలో ముచ్చటగా మూడోసారి 85,576 ఓట్ల మెజార్టీతో కేపీ వివేకానంద్ హ్యాట్రిక్ విజయం సాధించారు. సూరారం కట్ట మైసమ్మ తల్లి ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హ్యాట్రిక్ విజయం సాధించిన కేపీ వివేకానంద్‌కు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. మేడ్చల్ జిల్లా డీఎఫ్‌సీఎస్ చైర్మెన్ మన్నె రాజు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేస్తా



▸ **జగదీశ్వర్ గౌడ్**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి ప్రజలతోనే ఉంటాం, ప్రజాలకోసమే పని చేస్తాం అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. ఎన్నికలలో గెలుపోటములు సహజం అని, ప్రజాతీర్పును గౌరవిస్తాం అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్, ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ మీద తన మీద నమ్మకం ఉంచి, ఒక లక్ష తొమ్మిది వేల తొమ్మిది వందల ముప్పై (1,09,930) ఓట్లు వేసి ఆశీర్వదించిన శేరిలింగంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. తన వెంట నడిచిన నియోజకవర్గ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజారిటీ అందించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ,టీపీసీసీ అధ్యక్షులు, రేవంత్ రెడ్డి నాయకత్వంలో మునుముందు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.

ముచ్చటగా మూడవసారి విజయం అందుకున్న గాంధీ

▸ **41.142 ఓట్ల మెజార్టీతో సమీప అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ పై గెలుపు**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ముచ్చటగా మూడవసారి విజయం సాధించి హ్యాట్రిక్ ఎమ్మెల్యే నిలిచిన శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరికెపూడి గాంధీ ఈ ఎన్నికల్లో తన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ పైన 41,142 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అరికెపూడి గాంధీ ,2014 టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి బీఆర్ఎస్‌లో చేరి,అనంతరం 2018లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ప్రస్తుతం అదే బీఆర్ ఎస్ నుంచి పోటీ చేసి ముచ్చటగా మూడవసారి గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించి కేసీఆర్‌కు కానుకగా ఇస్తానంటూ బరిలో నిలబడి, గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించారు. ఇక బీఆర్ఎస్ కార్పొరేటర్‌గా ఉన్నటువంటి జగదీశ్వర్ గౌడ్ కార్పొరేటర్ పదవికి రాజీనామా చేసి,



కాంగ్రెస్ పార్టీలో చేరి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలవగా, బీఆర్ఎస్ పార్టీకి గట్టి పోటీని ఇచ్చి,1,01,640 ఓట్లు సాధించి ద్వితీయ స్థానంతో సరిపెట్టుకున్నారు. ఇక బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలబడ్డ, మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ కుమారుడు, రవి కుమార్ యాదవ్72,479 ఓట్లు సాధించి మూడవ స్థానానికి పరిమితమయ్యారు.

హ్యాట్రిక్ విజయం సాధించిన కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు భారీ మెజార్టీ సాధించి, హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ మీద, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు 70,387ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ ఎన్నికల పోలింగ్‌లో కృష్ణారావుకి మొత్తం 1,35,635 ఓట్లు పోల్ అవ్వగా, కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థి అభ్యర్థి బండి రమేష్‌కు మొత్తం 65, 248 ఓట్లు పోలై మాధవరం కృష్ణారావు చేతుల్లో ఓటమి పాలయ్యారు. ఇక బీజేపీ, జనసేన పార్టీ బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ 39,830 ఓట్లతో మూడవ స్థానంలో నిలిచారు.

వికలాంగులను మానవత్వంతో ఆదరించాలి

▸ **హెల్పింగ్ హార్ట్ సొసైటీ అధ్యక్షులు తూటే విజయ్ కుమార్**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సమాజంలో వికలాంగులను చిన్నచూపు చూడకుండా మానవత్వంతో ప్రతి ఒక్కరు ఆదరించాలని హెల్పింగ్ హార్ట్ సొసైటీ అధ్యక్షుడు తూటే విజయ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అశోక చక్ర వికలాంగుల, వితంతు, వయోవృద్ధుల, సంఘ కార్యాలయ ఆవరణలో హెల్పింగ్ హార్ట్ సొసైటీ ఆధ్వర్యంలో వికలాంగులతో కేక్ కట్ చేయించి వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో గడిచిన నాలుగైదు ఏండ్ల నుంచి తోచినంతలో వారికి



సహాయ సహకారాలు అందజేస్తూ ఆదరిస్తున్నామ న్నారు. తామిచ్చే ఈ ప్రోత్సాహం వల్ల వికలాంగులు కూడా ఎంతో మనో ధైర్యంతో సంతోషంగా ఉంటారన్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక చక్ర వికలాంగుల సంఘం అధ్యక్షులు ఏసుబాబు,సభ్యులు శ్రావణ్, బాబురావు, గోపాల్ పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరేకపూడి గాంధీ అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా, కౌంటింగ్ సెంటర్ వద్ద గాంధీకి ఆల్విన్ కాలని డివిజన్ యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, ఉపాధ్యక్షుడు కాశినాథ్ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మల్కాజిగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి విజయం సాధించడంతో ఆదివారం అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో విజయోత్సవాలు జరుపుకున్నారు. నవతెలంగాణ-నేరేడ్‌మెట్



సంబురాలు చేసుకున్న వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్, నాయకులు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరికెపూడి గాంధీ అఖండ మెజారిటీతో గెలిచారు. ఈ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ మాధవరం నగర్ కాలనీలోని, కార్పొరేటర్ కార్యాలయం దగ్గర డివిజన్ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, ఉద్యమకారులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి, టపాసులు పేల్చి సంబరాల్లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, నాయి నేని చంద్రకాంత్ రావు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు , కార్యకర్తలు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మల్కాజిగిరి

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాని పురస్కరించుకొని వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎస్.వినయ్ ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవం వేడుకలు ఆదివారం నిర్వహించారు. సమాజంలో సకళంగులతో పోటీ పడుతూ అన్ని రంగాల్లో రానిస్తున్నం అన్నారు. వైకల్యం అనేది మా శరీరానికే కాని మనసుకు కాదు. ఇది స్ఫూర్తిగా తీసుకొని విద్య రంగాల్లో క్రీడా రంగాల్లో వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. ఒక హెలెన్ కిల్లర్ ఒక బ్రెయిలీ లిపి వంటి గొప్ప గొప్ప వ్యక్తులు మా వికలాంగులు దినోత్సవాన్ని సెలవు దినంగా ప్రకటించాలి. వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గాంధీ పార్క్‌లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.కృష్ణ నాయక్, జి.నర్సింహ, వై.రాము, ఎల్.సోను, ఆర్.రేవతి, జి.హజరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి పడిపూజ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అల్వాల్ సర్కిల్ సీనియర్ నాయకుడు అయ్యప్ప స్వామి శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో 18వ మెట్టు పడిపూజ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. తోట పెంట రెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన పడి పూజ కార్యక్రమంలో అయ్యప్ప భక్తి గీతాలు, భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఆయన సతీమణి మైనంపల్లివాణి హన్మంతరావు, మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా అయ్యప్ప శ్రీశైలం యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, స్వామి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తా



▸ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా, ముచ్చటగా మూడవసారి అత్యధిక మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గం ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, కృతజ్ఞతలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలియజేశారు. గడిచిన రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ,నియోజకవర్గ ప్రజలందరి ఆదరాభిమానాలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపెందుకు కృషి చేశానని తెలిపారు. తన పై నమ్మకంతో మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించిన మి అందరి రుణం తీర్చుకోలేనిదని అన్నారు. మి నమ్మకాని వమ్ము చేయకుండా అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తాననీ హామీ ఇస్తున్నానని పేర్కొన్నారు. తన గెలుపుకు కృషి చేసిన అందరికీ మరో మారు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు.

సనత్ నగర్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ హ్యాట్రిక్..



▸ 41827 ఓట్ల మెజార్టీ సాధించిన తలసాని

నవతెలంగాణ-బేగంపేట్

సనత్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి , మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మూడో సారి గెలిచి హ్యాట్రిక్ సాధించారు. 41,827 మెజార్టీ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించిన మొదటి వ్యక్తిగా తలసాని శ్రీనివాస్ యాదవ్ నిలిచారు. నియోజకవర్గంలో మొత్తం 2,49,022 మంది ఓటర్లు ఉండగా, 1,28,263 ఓట్లుపోలయ్యాయి. తలసాని శ్రీనివాస్ యాదవ్ 72,557 ఓట్లు సాధించి మొదటి స్థానంలో నిలవగా, బీజేపీ అభ్యర్థి, మాజీమంత్రి మర్రి శశిధర్ రెడ్డి 30,730 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలిచారు. కాగా రాష్ట్రమంతటా కాంగ్రెస్ హవా కొనసాగుతున్నా కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కోట నిలిమా 22,492 ఓట్లు సాధించి మూడో స్థానంతో సరిపెట్టుకున్నారు. ఈ నియోజకవర్గ నుంచి 13 మంది అభ్యర్థులకు డిపాజిట్ దక్కలేదు. ఇదే క్రమంలో నోటాకు 1040 మంది ఓటు వేశారు. నియోజకవర్గంలో తలసాని శ్రీనివాస్ చేసిన అభివృద్దే ఆయన గెలుపుకు కారణంగా నిలుస్తోంది. అప్పటి ఉమ్మడి ఏపీ ముఖ్యంత్రి మర్రి చెన్నారెడ్డిఈ నియోజకవర్గంనుంచి 1989లో పోటీ చేసి విజయం సాధించి ముఖ్యమంత్రిపదవి చేపట్టారు. 1992లో మధ్యంతర ఎన్నికలు రావడంతో అక్కడ నుంచి మర్రిచెన్నారెడ్డి కుమారుడు మర్రి శశిధర్ రెడ్డిపోటీ చేసి విజయం సాధించారు.1999లో సనత్ నగర్ నుంచి పోటీచేసి శశిధర్ రెడ్డి టీడీపీ అభ్యర్థి శ్రీపతి రాజేశ్వర్ చేతిలో ఓటమి పాలయ్యారు. మర్రి శశిధర్ రెడ్డి తిరిగి 2004,2009లో వరుసగా రెండుసార్లు సతన్ నగర్ నుంచి పోటీ చేసివిజయం సాధించారు. మర్రి శశిధర్ రెడ్డి ఈ నియోజకవర్గ నుంచిమూడు సార్లు గెలిచినా వరుసగా గెలువలేదు. దీంతో తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ నియోజకవర్గ నుంచి 2014,2018లో వరుసగా విజయం సాధించి 2023లో జరిగిన ఎన్నికల్లో మూడో సారి విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టారు.

ప్రజలతీర్పును అంగీకరిస్తున్నాం.. తలసాని శ్రీనివాస్ యాదవ్

ప్రజలు మార్పును కోరుకున్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీకి అవకాశమిచ్చారు. ప్రజల తీర్పును అంగీకరిస్తున్నాం. ప్రస్తుతం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే కాంగ్రెస్ ప్రజల సంక్షేమం కోసం పాటు పడాలని సనత్ నగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం ఓయూలోని సనత్ నగర్ నియోజకవర్గ డీఆర్సీసెంటరుకు వచ్చి గెలుపు ధృవీకరణపత్రాన్ని అందుకున్న శ్రీనివాస్ మిడియాతో మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపు ఓటములు సర్వసాధారణమన్నారు. మా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్న శ్రీనివాస్ యాదవ్ గ్రేటర్ హైదరాబాద్లో మా పార్టీ స్పష్టమైనమెజార్టి సాధించిందన్నారు. నేను చేపట్టిన అభివృద్దిని చూసే ప్రజలను సనత్ నగర్లో మరోసారి అవకాశమిచ్చారని అన్నారు. ఈవిజయాన్నిసనత్నగర్ ప్రజలకు అంకితమిస్తున్నట్లు చెప్పారు. ఒకమంత్రిగా ఉండి ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లే ప్రతిపక్షంలో ఉన్నా ఒక ఎమ్మెల్యేగా నా పాత్రపోషిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని చెప్పారు.

ప్రజాతీర్పును గౌరవిస్తామని మాజీ మంత్రి, సనత్ నగర్ MLA తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ఉస్మానియా యునివర్సిటీలో కాలేజ్ ఆఫ్ కామర్స్‌లోని కౌంటింగ్ కేంద్రం వద్ద అధికారులు ఫలితాలు ప్రకటించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. తాను సనత్ నగర్ నుంచి మూడోసారి గెలిచానన్న సంతోషం కంటే ప్రభుత్వంలోకి రాలేకపోతున్నామనే బాధ ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న కాంగ్రెస్ పార్టీకి ఆయన అభినందనలు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాలలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగాKCR నాయకత్వంలో గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో జరిగిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో త్రాగు, సాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని, విద్యుత్ సరఫరా ను కూడా ఎంతో మెరుగుపరచి 24 గంటల పాటు ఇవ్వడం జరిగిందని వివరించారు. అదేవిధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని వివరించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ప్రతిపక్షపాత్రను బాధ్యతగా పోషిస్తామని చెప్పారు. మినీ ఇండియా గా పిలువబడే హైదరాబాద్ నగరంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ ఎంతో అభివృద్ధి చేసిందని చెప్పారు. హైదరాబాద్ లో మున్సిపల్ శాఖా మంత్రిగా KTR ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలతో స్పష్టమైన మెజార్టీని సాధించామని చెప్పారు. నూతనంగా ఏర్పడే ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని, ప్రజలు ఆశించిన పాలనను అందిస్తారని ఆశిస్తున్నామని అన్నారు. తనపై పోటీలో నిలిచి ఓటమి చెందిన కాంగ్రెస్ అభ్యర్థి కోట నీలిమ, BJP అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డిలకు మంత్రి తన సానుభూతిని తెలిపారు. రాజకీయాలలో గెలుపు, ఓటములు సహజమని, ఓటమి చెందామని అధైర్యపడొద్దని చెప్పారు. ఎన్నికల సందర్భంగా భాగస్వాములైన వివిధ శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులకు అభినందనలు తెలిపారు.

నియోజకవర్గ ప్రజల విజయం తలసాని

తన గెలుపు సనత్ నగర్ నియోజకవర్గ ప్రజల విజయం అని, అది వారికే అంకితం అని మాజీ మంత్రి, సనత్ నగర్ MLA తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీలోని సెంటర్ కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో కౌంటింగ్ నిర్వహించారు. ఈ ఫలితాలలో తలసాని శ్రీనివాస్ యాదవ్ 41,827 ఓట్ల మెజార్టీతో గెలిచినట్లు అధికారులు ప్రకటించిన అనంతరం రిటర్నింగ్ అధికారి కిషన్ రావు చేతులమీదుగా ధృవీకరణ పత్రాన్ని అందుకున్నారు. కౌంటింగ్ సెంటర్ వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న BRS పార్టీ శ్రేణులు ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. తన గెలుపుకు కృషి చేసిన, సహకరించిన నియోజకవర్గ ప్రజలకు, ఓటర్లకు, పార్టీ శ్రేణులకు ఆయన అభినందనలు తెలిపారు.

7

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మేడ్చల్-ఉప్పల్

సోమవారం | డిసెంబర్ 04, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ విజయంతో నాయకుల సంబురాలు



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా కాప్రా డివిజన్‌లోని కాంగ్రెస్ కార్యకర్తలు పటాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేస్తూ సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పత్తి కుమార్, నాగశేషు, ఆడెపు శ్రీనివాస్, తోటకూర శ్రీకాంత్, నాగరాజు, కిరణ్, సందీప్‌గౌడ్, మురళీ, చంద్రశేఖర్‌రెడ్డి, రాజు, జగదీష్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, జ్యోతి, లక్ష్మీ, విజయ్, నాగరాజు గౌడ్, కమలాకర్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు

- మేడ్చల్‌లో ఎమ్మెల్యేగా మల్లారెడ్డి
- 2018, 2023లో కాంగ్రెస్ అభ్యర్థులపై గెలుపు



నవతెలంగాణ-కీసర

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డి రెండో సారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. మల్లారెడ్డికి 1,86 ,017 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు 1,52,598 ఓట్లు రావడంతో 33 ,419 ఓట్ల మెజార్టీతో మల్లారెడ్డి విజయం సాధించారు. మేడ్చల్ నియోజకవర్గంలో 6,37,837ఓట్లు ఉండగా 3,96,988 ఓట్లు నమోదు అయ్యాయి. పోస్టల్ బ్యాలెట్‌లో బీఆర్ఎస్‌కు 480, కాంగ్రెస్‌కు 2081, బీజేపీ 828 ఓట్లు నమోదు అయ్యాయి. బీజేపీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్‌రెడ్డికి 50,535 ఓట్లు సాధించారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మల్లారెడ్డికి 1,67,324 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఎల్ఆర్‌కు 79,334 ఓట్లు రాగా 87,990 ఓట్లతో మెజార్టీతో మల్లారెడ్డి గెలుపొందారు.



శ్రీరామలింగేశ్వరుడిని దర్శించుకున్న మల్లారెడ్డి

మేడ్చల్ ఎమ్మెల్యేగా రెండోసారి గెలవడంతో మల్లారెడ్డి కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామి వారి దయతో అందరూ బాగుండాలని కోరినట్లుతెలిపారు.



పోలింగ్‌కేంద్రం వద్ద విజయ సంకేతం చూపిస్తున్న మల్లారెడ్డి

ఉప్పల్ ఎమ్మెల్యేగా ధ్రువీకరణ పత్రాన్ని అందుకుంటున్న బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డి ఎన్నిక

- ఆర్థిక శుభాకంక్షలు తెలిపిన చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



నవతెలంగాణ-కాప్రా

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున ఉప్పల్ ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డి విజయం సాధించడంతో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ బండారికి శుభాకాంక్షలు తెలిపారు. చర్లపల్లి డివిజన్ నుంచి 5884 ఓట్ల భారీ ఆధిక్యం ఇచ్చి లక్ష్మారెడ్డికి గెలుపునకు కృషి చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యేను టికెట్‌ను మాజీ మేయర్ రామ్మోహన్ ఆశించినప్పటికీ హైకమాండ్ బండారి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయించడంతో క్యాడర్‌ను అంతా కలుపుకొని ఎలాంటి విభేదాలు లేకుండా పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేస్తూ తన గెలుపునకు కృషి చేసిన వారిని బండారి అభినందించారు. డివిజన్ వ్యాప్తంగా అహర్నిశలు పని చేసిన బూత్ కమిటీ, క్లస్టర్ సభ్యులకు, ఉద్యమ నాయకులకు, కాలనీల సంక్షేమ కమిటీ సభ్యులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

మల్లారెడ్డి గెలుపుతో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు





మేడ్చల్‌లో..

నవతెలంగాణ- మేడ్చల్

బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డి ఘనవిజయం సాధించడంతో మేడ్చల్ మండల వ్యాప్తంగా మేడ్చల్ మున్సిపల్, గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు బాణసంచా కాల్చి, స్వీట్లు తినిపించుకొని బ్యాండ్ చాపుడ్లతో నృత్యాలు చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి ఒకసారి ఎంపీగా, రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడం అభినందనీయమన్నారు. మల్లారెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులే విజయాన్ని చేకూర్చాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డిని పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



మేడ్చల్‌లో..



కీసరలో..

కీసరలో..

అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ ఎమ్మెల్యేగా మల్లారెడ్డి రెండోసారి గెలవడంతో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. ఆదివారం కీసర మండలంలోని నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లోని బీఆర్ఎస్ శ్రేణులు బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కౌన్సిలర్ గోక కళావతి యాదగిరి, ఎలిజాల నగేష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

శామీర్‌పేటలో..

శాసనసభ ఎన్నికల్లో భాగంగా నవంబర్ 30న ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. డిసెంబర్ 3న ఆదివారం వెలువడిన ఫలితాల్లో మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డి విజయం సాధించిన సందర్భంగా తూంకుంట మున్సిపాలిటీ , శామీర్ పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని బీ ఆర్ఎస్ నేతలు టపాసులు కాల్చి స్వీట్లు పంచుకుని విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.



శామీర్‌పేటలో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
సోమవారం | డిసెంబర్ 04 2023 | www.navatelangana.com



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు బక్క మైపాల్ ఆధ్వర్యంలో గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ ఎమ్మెల్యేగా గెలిచినందుకు మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిపించారు

నవతెలంగాణ-మర్పల్లి

కొడంగల్‌లో భారీ మెజార్టీతో రేవంత్ రెడ్డి గెలుపు





- ఎమ్మెల్యే టు సీఎం

నవతెలంగాణ-కొడంగల్

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల కోసం ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ప్రజలు ఎదురుచూస్తూ గెలుపు ఎవరిది అనే చర్చ కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి గెలుపుతో ఆ చర్చకు తెర పడినట్లు అయింది. కొడంగల్‌లో కొడంగల్‌ని యోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్య హెూరాహెూరీ పోటీ ఉందనుకున ప్రజలకు అసెంబ్లీ ఫలితాలు వెలువడడంతో రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో భారీ మెజారిటీతో గెలుపొందడంతో కొడంగల్ నుండి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితారని కొడంగల్‌లో జోరుగా చర్చ జరుగుతుంది, టీపీసీసీగా బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌ను ముందుండి నడిపించారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డిలు ఎన్నికల నోటిఫికేషన్ ముందు నుంచి 'నువ్వా నేనా' అన్న విధంగా కొనసాగిన ఆ తర్వాత రేవంత్ రెడ్డి పుంజుకొని ఎన్నికల ఫలితాల్లో ప్రతి రౌండ్‌లోను ఆధిక్యతను కనబరిచిన రేవంత్ రెడ్డి సుమారు 30 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి ఓటమి దిశగా ఉండడంతో కౌంటింగ్ కేంద్రం నుండి మధ్యలోనే వెళ్లి పోయారు.

రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం

ఒక సాధారణ మండల నాయకుడిగా బీఆర్ఎస్‌లో మొదలైన రేవంత్ రెడ్డి ప్రస్థానం, బీఆర్ఎస్‌లో జడ్పీటీసీ టికెట్ దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి జడ్పీటీసీగా విజయం సాధించి, అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడీపీ మద్దతుతో గెలిచిన రేవంత్ రెడ్డి టీడీపీలో చంద్రబాబు సమక్షంలో చేరారు. ఆ తర్వాత చంద్రబాబు సన్నిహితుడుగా, నమ్మిన బంటుగా పార్టీలో ఎదుగుతూ టీడీపీ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు రేవంత్ రెడ్డికి వచ్చాయి. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత తెలంగాణలో మారిన పరిస్థితులకు అనుగుణంగా కేసీఆర్‌ను వ్యతిరేకించే ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌లో రేవంత్ రెడ్డి చేరారు. కాంగ్రెస్‌లో అతి తక్కువ సమయంలో అధిష్టానం అభిమానం చురగొని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికయ్యా రు. కాంగ్రెస్ అధ్య క్షుడు బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ గెలు పునకు అనేక రకాల కృషి చేస్తూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టేందుకు సరిపడ్డ అసెంబ్లీ స్థానాలను సంపాదించుకుంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో రేవంత్ రెడ్డి సీఎం అయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

కుటుంబ నేపథ్యం....

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా, వంగూరు మండలం, కొండారెడ్డిపల్లి గ్రామంలో నవంబర్ 8, 1969 సంవత్సరంలో జన్మించారు. తండ్రి నరసింహారెడ్డి, తల్లి రామచంద్రమ్మ ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు జైపాల్‌రెడ్డి అన్న కూతురు గీతాను వివాహ మాడారు.

విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో....

మహబూబ్‌నగర్‌కు చెందిన రేవంత్ రెడ్డి చిన్ననాటి నుంచి రాజకీయాల పట్ల ఆసక్తి కనబరిచేవారు. డిగ్రీ చదువుతున్న సమయంలో అఖిలభారత విద్యార్థి పరిషత్ నాయకుడిగా పనిచేశారు.

రాజకీయ ప్రస్థానం

2014లో కొడంగల్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి గుర్నాథ్ రెడ్డిపై టీడీపీ నుండి పోటీ చేసిన రేవంత్ రెడ్డి గెలుపొంది శాసనసభకు ఎన్నికయ్యారు. 2009 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో కొడంగల్ నియోజక వర్గం నుంచి ఆయన మరోమారు గెలుపొందారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చెందిన గుర్నాథ్ రెడ్డిని మరోమారు ఓడించారు. టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పని చేస్తూ 2017 అక్టోబర్ లో టీడీపీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. 2018 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి పోటీ చేసి పట్నం నరేందర్ రెడ్డి చేతులో ఓటమి పాలయ్యారు. 2019 మేలో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీ చేసి ఎంపీగా గెలుపొందారు. తెలంగాణ టీపీసీసీ అధ్యక్షు డిగా 26 జూన్ 2021 కాంగ్రెస్ రేవంత్ రెడ్డిని నియ మించింది,

ఎమ్మెల్యే టు సీఎం

రేవంత్ రెడ్డి 2021 జిల్లా 7న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వివరాలు ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్ సమక్షంలో టీపీసీసీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికలు 2023లో కొడంగల్, కామరెడ్డి నియోజకవర్గాల నుండి పోటీ చేశారు. 2023 ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని ఓడించి 30 వేల పైచిలుకు మెజార్టీతో గెలుపొందారు. కొడంగల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఏ మంత్రి పదవీ చేయని రేవంత్ రెడ్డి ఏకంగా ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందని కొడంగల్ ప్రజలు సంబురాలు జరుపుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రం తర్వాత తెలంగాణలో చతికిల పడింది. వందల ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ తెలంగాణలో కనుమరుగవుతుందా పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్న సమయంలో కాంగ్రెస్‌పై ఉన్న అభిమానంతో కొంతమంది ప్రజలు గెలిపించారు. గెలిచినవారు ప్రజలకు హ్యాండ్ ఇచ్చి బీఆర్ఎస్‌లో చేరడంతో ప్రజల్లో కాంగ్రెస్‌పై పూర్తిగా నమ్మకం సన్న గిల్లింది. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లో దూకుడును చూసి న అధిష్టానం రేవంత్ రెడ్డికి ఫిదా అయ్యింది. దీంతో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు రేవంత్‌రెడ్డికి కట్టబెట్టారు. కాంగ్రెస్ కష్టాల్లో కూరుకుపోయిన సమయంలో రేవంత్ రెడ్డిని అధిష్టానం 2021 జూన్ 26న టీపీసీసీ అధ్యక్షులుగా బాధితలు చేపట్టిన రే వంత్‌రెడ్డి తెలంగాణలో కాంగ్రెస్ స్పీడ్ పెంచి రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు వచ్చారు.

కొడంగల్‌లో సంబురాలు

కొడంగల్ నుండి రేవంత్ రెడ్డి సీఎం అవుతారని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామ గ్రామానా పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించుకుంటున్నారు.

ప్రజల తీర్పుతో కాంగ్రెస్ అఖండ విజయం





- పరిగి గడ్డపై కాంగ్రెస్ జెండా
- టీఆర్ఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకున్నాం

నవతెలంగాణ-దోమ

ప్రజల తీర్పుతో పరిగి గడ్డపై కాంగ్రెస్ అఖండ విజయం సాధించిందని పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు బస్పల్లి, ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ యువనాయకులు బైక్‌లతో ర్యాలీలు తీసి, టపాకాయలు కాల్చి కాంగ్రెస్ విజయం సాదించిన ఆనందాన్ని పంచుకున్నారు. బొంపల్లి గ్రామ సీనియర్ నాయకులు రిటైర్డ్ ఏఎస్ఐ ఆర్.ఆంతి రెడ్డినీ కలిసి కాంగ్రెస్ విజయాన్ని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబురాలు

- జిల్లా నాయకుల హర్షం



నవతెలంగాణ-మర్పల్లి

మండలానికి చెందిన గడ్డం ప్రసాద్ కుమార్ ఆదివారం వికారాబాద్ ఎమ్మెల్యేగా గెలవడంతో మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహిస్తూ టపాకాయలు పేల్చి కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సంబురాలు జరుపుకున్నారు. జిల్లా నాయకుడు సుభాష్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా ప్రసాద్ కుమార్‌ను కలిసి శాలువా పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శేఖర్ యాదవ్, మండల నాయకులు నర్సింగ్ యాదవ్ తదితరులున్నారు.

సంబురాల్లో కాంగ్రెస్ నాయకులు





నవతెలంగాణ-ధారూర్

వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపుతో గ్రామ గ్రామానా మండలాల్లో కాంగ్రెస్ సంబురాలు భారీ ర్యాలీతో డీజే సౌండ్‌లతో ఆయన గెలుపుతో కాంగ్రెస్ మండల నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

తాండూర్‌లో హస్తం జోరు



- గ్రామాల్లో సంబురాలు
- కాంగ్రెస్ కార్యకర్తలు

నవతెలంగాణ-తాండూర్ రూరల్

రెండు నెలలుగా అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల తర్వాత పోటాపోటీగా ప్రచారాలు చేసి గత నెల 30వ తేదీన ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. వాటి ఫలితాలు ఆదివారం విడుదల కావడంతో తాండూర్‌లో హస్తం జోరు కనబరిచింది. బీఆర్ఎస్ అభ్యర్థిపై 6284 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి గెలుపొందారు. దీంతో గ్రామాల్లో సైనికుల పని చేసిన కార్యకర్తలు టపాకాయలు పేల్చి సంబురాలు నిర్వహించుకున్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ కల నెరవేరాలంటే కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావాలని నినాదంతో కార్యకర్తలంతా ఏకతాటి పైకి వచ్చి సైనికుల పనిచేసే ఈ విజయం సాధించామని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
సోమవారం | డిసెంబర్ 04 2023 | www.navatelangana.com

మైనంపల్లి హనుమంతరావు ఓటమి

నవతెలంగాణ -సిటీబ్యూరో

మల్కాజిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు ఓటమిపాలయ్యారు. బీఆర్ఎస్ అధిష్టానంతో తెగదింపులు చేసుకుని కాంగ్రెస్‌లో చేరిన మైనంపల్లి మల్కాజిగిరితోపాటు తన కొడుక్కి మెదక్ టికెట్‌ను దక్కి ంచుకున్నారు. రెండు నియోజకవర్గాల్లోనూ నిరంతరం ప్రచారం నిర్వహించారు. కొడుకు గెలుపొందగా.. మైనంపల్లి మాత్రం ఓడిపోయారు. మెదక్ నియోజకర్గంపై ప్రత్యేక దృష్టి సారించిన మైనంపల్లి మల్కాజిగిరిని అంతగా పట్టించుకోకపోవడంతో



ఈ పరిస్థితి ఏర్పడింది. మల్కాజిగిరి లో అడపా దడపాగా ప్రచారం నిర్వహించారు. నిత్యం ఆయన భార్యమాత్రమేఓటర్లను కలుస్తూ వచ్చారు. దీంతో మల్కాజిగిరిలో ఓటమిని చవి చూడాల్సి వచ్చింది.

పదవి మీద ఆశలేదు : మైనంపల్లి

తనకు పదవి మీద ఆశ లేదని, తన కొడుకు గెలవడం సంతోషకరం అని మాల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. ఫలితాల అనంతరం ఆయన మీడియాతో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైనా తన ప్రయాణం కాంగ్రెస్‌తోనే ఉంటుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ స్పష్టమైన మెజార్టీ సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

ఉప్పల్ గడ్డపై రెండవ సారి ఎగిరిన

గులాబీ జెండా



నవతెలంగాణ -హైదరాబాద్

తెలంగాణ రాష్టంలో మొత్తం కాంగ్రెస్ గాలి విచినా... ఉప్పల్‌లో మాత్రం కాంగ్రెస్‌కు ఎదురు గాలి వీచింది. అసెం బ్లీ అభ్యర్థుల ఎపింక ముందు జరిగిన అనేక సర్వేలలో కాంగ్రె స్‌కు అనుకూలంగా ఉన్నా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికతో అనేక మంది సీనియర్ నాయకులు, అనేక మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో కాంగ్రెస్ కంచుకోటగా ఉన్నా ఉప్పల్ నియోజకవర్గం ఒక్కసారిగా డీలా పడింది. దింతో ఎన్నికల నోటిఫికేషన్ నుండే కాంగ్రెస్‌కు ఎదురు గాలివీచింది. రాష్టంలో కాంగ్రెస్ గాలి అభ్యర్థికి కలిసి వస్తుంది అనుకున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీకీ మాత్రం ఉప్పల్ వ్యతిరేక పవనాలు వీచాయి.

ఉప్పల్ రెండవ సారి ఎగిరిన గులాబీ జెండాలి

బీఆరస్ అధినేత గ్రేటర్ హైదరాబాద్‌లోని ఉప్పల్ నియోజకవర్గ సిట్టింగ్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి కాకుండా, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారు లక్ష్మారెడ్డి టికెట్ కేటాయించడంతో ఇక్కడ బీఆర్స్ అభ్యర్థి గెలుపు ఖాయమయినట్లు నాయకులు భావించారు. ఉప్పల్ నియోజక వర్గంలో ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో ఎప్పుడూ కూడా రెండో సారి ఒకే పార్టీ కానీ దాని అదిగమిస్తూ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి విజయం సాధించారు. లక్ష్మారెడ్డి సౌమ్యుడుగా ఉండడంతో అయనను ఉప్పల్ నియోజకవర్గం ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించనారు.

ఉప్పల్‌లో వాడిన కమలం

ఉప్పల్ నియోజకవర్గంలో కమలం పార్టీ పొందడంలో పూర్తిగా విఫలమయ్యింది. బిజెపి అభ్యర్థి ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ గత రెండు దఫాలుగా డిపాజిట్ కోసం పాకులాడిన ప్రజల మాత్రం తిరస్కరిస్తున్నారు. మోడీ చరిష్మా అంటూ గొప్పలు చెప్పుకుంటున్నా కమలం నేతలకు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు.

జిల్లాలో 'కారు' జోరు

(మొదటిపేజీ తరువాయి)

హవానే కొనసాగింది. ఉప్పల్ అభ్యర్థి మొదటిలీడ్‌లోఉన్నా..చివరికి డీలా పడ్డారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంక గాంధీ, రేవంత్‌రెడ్డి రోడ్డుషో, పర్యటనలు జిల్లాలోపెద్దగాపని చేయలేదు. ఆరు హామీల పై జిల్లా ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపలేదు. మల్కాజిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యె మైనంపల్లి హనుమంత రావు ఓటమి పాల య్యారు. ఊసేలేని బీజేపీ..జిల్లాలో బీజేపీ ప్రచారం ప్రభావం చూపలేదు. ఒక్క సీటు కూడాదక్క లేదు.కుత్బుల్లాపూర్‌లోరెండో స్థా నంలో కొన సాగినా కేవలంలక్ష ఓట్లుమాత్రమే వచ్చాయి. మల్కాజిగిరి, ఉప్పల్‌లో పాత అభ్యర్థులే బరి లోకి దిగినా వారి చరిస్మా పని చేయలేదు. ఇక కేంద్రమంత్రులు అమిత్‌షారోడ్డుషో, రాజరాథ్‌సింగ్ బహిరంగసభ అంతగా ప్రభావం చూపలేకపోయాయి. పొ త్తులో భాగంగా కూకట్‌పల్లిలో జనసేన పో టి చేసి నాటిపాజిట్ కూడా దక్కించుకోలేకపోయింది.

ఐదు నియోజకవర్గాల్లోనూ 'కారు' జోరు:

జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ హవా కొనసాగింది. పాత, కొత్త అభ్యర్థులు అనే తేడా లేకుండా ఓటర్లందరూ 'కారు' వైపే మొగ్గు చూపారు. మల్కాజిగిరి, ఉప్పల్‌లో కొత్త వ్యక్తులే అయినా.. పాత ముఖాలే కావడంతో ఓటర్లు బీఆర్ఎస్‌కే జై కొట్టారు. వీరిద్దరూ దాదాపు 50 వేల మెజార్టీతో గెలుపొందారు.

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
సోమవారం | డిసెంబర్ 04 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యే గాంధీకి అభినందనలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ విజయోత్సవ వేడుకలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్‌పటేల్, యువజన నాయకులు అఖిల్ పటేల్, ఆదిల్ పటేల్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున విజయోత్సవ వేడుకల్లో సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడిగాంధీ గెలుపు కోసం కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తలకు, నాయకులకూ, యువ నాయకులకూ, అభిమానులకూ, ప్రజలకూ హమీద్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు.

భారీ మెజార్టీతో సబితమ్మ గెలుపు

- బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డికి 26,158 ఓట్ల భారీ మెజార్టీ
- రెండవ స్థానంలో బీజేపీ, మూడవ స్థానంలో కాంగ్రెస్, నోటాకు 2,051

నవతెలంగాణ-కందుకూరు, మహేశ్వరం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి 26,158 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తమ సమీప అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌పై సబితమ్మ గెలుపొందారు. బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ రెండవ స్థానంలో ఉండగా, కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మూడవ స్థానంలో పరిమితం కావాల్సి వచ్చింది. సీవీఆర్ ఇంజినీరింగ్ కళా శాలలో ఉదయం 8 గంటలకు మొదట బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. అనంతరం ఈవీఎం మిషన్ లోని ఓట్ల లెక్కింపు ఎన్నికల సిబ్బంది ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. పోలీసు బందోబస్తు నిర్వహించారు. బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌కు 1168 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మకు 825, ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్ఆర్ కు 1126, ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి కొత్త మనోహర్ రెడ్డికి 70 ఓట్లు వచ్చాయి. మహేశ్వరం నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 5,46,577 ఉండగా అందులో 3,02,576 ఓట్లు పోలయ్యాయి. బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మకు 1,25,549 ఓట్లు సాధించారు. బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌కు 99,096 ఓట్లు సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి 70,515 ఓట్లు సాధించారు. నోటాకు 2,051 ఓట్లు వేసి, పార్టీలపై వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఇతరులకు 2,309 ఓట్లు వేశారు. మొత్తం 28 టేబుల్స్ 20 రౌండ్స్. ఒకటో రౌండ్‌లో బీజేపీ ఆధిక్యత చూపించగా రెండవ రౌండ్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మ 20 రౌండ్ వరకు ఆధిక్యత చాటుతూ విజయం సాధించారు.



ఎమ్మెల్యే సబితమ్మకు గెలుపు పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల అధికారి సూరజ్‌కుమార్

సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

- ఎమ్మెల్యేగా గెలిచిన మల్‌రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షలు
- ఇబ్రహీంపట్నంలో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలి
- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య



నవతెలంగాణ-మంచాల

నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మంచాల మండలంలోని వివిధ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల్లో తమ అమూల్యమైన ఓటును సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పగడాల యాదయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచిన మల్‌రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. పదేండ్ల కాలం నుంచి తెలంగాణ రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్, ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేయని అభివృద్ధి పనులను, పరిష్కారం చేయని ప్రజా సమస్యలను, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాబోయే ముఖ్యమంత్రి సహకారంతో ఎమ్మెల్యేగా గెలిచిన మల్‌రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.

కాంగ్రెస్ విజయంలో భాగస్వాములైన ప్రజలందరికీ ధన్యవాదాలు

- ప్రజా తీర్పును గౌరవిస్తాం : కాంగ్రెస్ ఎమ్మెల్యే జగదీశ్వర్‌గౌడ్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఎన్నికలలో గెలుపోటములు సహజం అని, ప్రజాతీర్పును గౌరవిస్తూ, తనపై నమ్మకంతో ఉంచిన ప్రతీ ఒక్కరికీ కాంగ్రెస్ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ లక్షా 9930 ఓట్లలో తనను, కాంగ్రె స్ పార్టీని ఆశీర్వదించిన శేరిలింగంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళలా రుణపడి ఉంటాను. తన వెంట నడిచిన నియోజక వర్గ ప్రజానీ కానికి ధన్యవాదాలు అని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. శేరిలింగంపల్లి ప్రజలతోనే ఉంటూ, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు అఖండ మెజారిటీ అందించి నందుకు ధన్యవాదాలు తెలుపారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో మునుముందు కాంగ్రెస్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.



శేరిలింగంపల్లిలో సత్తా చాటిన బీఆర్ఎస్

నవతెలంగాణ-మియాపూర్

రాష్ట్రంలోనే అతిపెద్ద నియోజకవర్గమైన శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీ భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. నియోజకవర్గంలో మొత్తం 7,32,506 ఓట్లుండగా 3,57,812 ఓట్లు పోలైన విషయం తెలిసిందే. సెటిలర్స్ అత్యధికంగా ఉన్న ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం సాధించవచ్చనే ఊహాగానాలను పటాపంచలు చేస్తూ 47,134 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించి తనకు తిరుగులేదని అరికెపూడి గాంధీ నిరూపించారు. గతంలో టీడీపీ నుంచి గెలుపొందిన గాంధీ 75 వేలపైచిలుకు ఓట్ల ఆధిక్యంతో గెలుపొందిన విషయం తెలిసిందే. మూడోసారి కూడా బీఆర్ఎస్ నుంచి భారీ మెజార్టీ సాధించి శేరిలింగంపల్లిలో తనకు తిరుగులేదని మరోసారి రుజువు చేసుకున్నారు. శేరిలింగంపల్లిలో గాంధీకి 15,6,577 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్‌కు 1,09,937 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్‌కు 79,664 ఓట్లతో మూడవ స్థానంలో నిలిచారు.

శంకర్‌పల్లిలో కాంగ్రెస్ నాయకుల సంబురాలు



నవతెలంగాణ-శంకర్‌పల్లి

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలలో 66 సీట్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలుపొందడంతో ఆదివారం శంకర్‌పల్లిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చౌరస్తాలో, రామంతపూర్, లక్ష్మారెడ్డి గూడ గ్రామాల్లో టాపాకాయలు కాల్చి సీట్లు పంచిపెట్టారు. పదేండ్ల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రావడం పట్ల చాలా సంతోషంగా ఉందని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉంటే చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి పామేన భీంభరత్, బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య మధ్యలో హెూరాహెూరిగా సాగిన ఓట్ల లెక్కింపులో చివరకు 262 ఓట్ల మెజార్టీతో కాలే యాదయ్యకు వచ్చినా తెలియడంతో అధికారికంగా ప్రకటించలేదు. దీంతో మళ్లీ రీకౌటింగ్ చేయాలని కాంగ్రెస్ అభ్యర్థి కోరడంతో రీకౌటింగ్ చేస్తున్నట్టు సమాచారం.



ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ కొట్టిన గాంధీ

- రెండో స్థానంలో కాంగ్రెస్
- మూడోస్థానంతో సరిపెట్టుకున్న బీజేపీ

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

అసెంబ్లీ ఫలితాలు ఎంతో ఉత్కంఠంగా ఉంటా యనుకున్న శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఓట్ల లెక్కింపు మొదలైనప్పటి నుంచీ బీఆర్ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీకి మొదటి రౌండ్ నుంచి ఆధిక్యం లభిస్తూ వచ్చింది. ఏ దశలోనూ కాంగ్రెస్, బీజేపీలు తీవ్ర పోటీ ఇవ్వలేకపోయాయి. కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్, రెండో స్థానంలోను, బీజేపీ అభ్యర్థి మూడో స్థానంలో కొనసాగుతూ వచ్చారు. అరికెపూడి గాంధీ మొత్తం 23 రౌండ్లలోనూ అధిక్యం సాధిస్తూ వచ్చి చివరికి 46,647 ఓట్ల మెజారిటీతో ముచ్చటగా మూడోసారి గెలిచి హాట్రిక్ సాధించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకపోయినప్పటికీ గాంధీ గెలుపు పట్ల శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



ఎమ్మెల్యేగా కాలె యాదయ్య గెలుపు



నవతెలంగాణ-శంకర్‌పల్లి

చేవెళ్ల ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య స్వల్ప మెజార్టీతో గెలుపొందారు. ఉత్కంఠ పోరులో నువ్వా.. నేనా అన్నట్టు సాగిన కౌంటింగ్‌లో చివరికి 262 ఓట్లతో కాలె యాదయ్య ఎమ్మెల్యేగా గెలుపొందినట్టు ఎన్ని కల అధికారులు ధృవీకరించి, ఆయనకు ధ్రువీకరణ పత్రం అందజేశారు. దీంతో శంకర్‌పల్లిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
సోమవారం | డిసెంబర్ 04, 2023 | www.navatelangana.com

కార్వాన్‌లో ఎంఐఎం ఘన విజయం

నవతెలంగాణ - ధూల్ పేట్

కార్వాన్ నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీ నుండి 2వ సారి కౌసర్ మోహినుద్దిన్ గెలుపొందారు. ఈ ఎన్నికల్లో కౌసర్ మోహినుద్దిన్ 8,33,88 ఓట్లతో మొదటి స్థానంలో నిలువగా.. రెండవ స్థానంలో బీజేపీ అభ్యర్థి అమర్ సింగ్, మూడవ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి మిత్ర కృష్ణ నిలిచారు. ఈ సందర్భంగా ఆర్వో ఎమ్మెల్యే కౌసర్ మోహినుద్దిన్‌కు గెలుపు పత్రాన్ని అందజేశారు. కార్వాన్‌లో ఎంఐఎం విజయం సాధించడంతో ఎంఐఎం శ్రేణులు సంబురాలు నిర్వహించారు.



గ్రేటర్‌లో కారు హవా..!

- ప్రభావం చూపని కాంగ్రెస్
- పదిలంగా ఎంఐఎం కోట
- పలు స్థానాల్లో బీజేపీ గట్టి పోటీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్‌లో కారు హవా కొనసాగింది. రాష్ట్రమంతటా కాంగ్రెస్ గాలి వీచిన గ్రేటర్ ప్రజలు మాత్రం కారుకే జై కోట్టారు. మొత్తం 24 స్థానాలకుగాను 16స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం కేతనం ఎగురవేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేపోయింది. ఖైరతాబాద్, ముషీరాబాద్, జూబ్లీహిల్స్ స్థానాలు కచ్చితంగా గెలుస్తుందని పార్టీ, ఆపార్టీ సర్వేల్లో సైతం తెల్చిన చివరికి..అక్కడి ప్రజలు బీఆర్ఎస్ వైపు మొగ్గుచూపారు. ఇకపోతే మజ్లీస్ ఎప్పటిలాగే తన కోటను పదిలంగా కాపాడుకుంది. మొత్తం తొమ్మిది స్థానాల్లో పోటీ చేసినప్పటికీ.. పాత ఏడు స్థానాలను తిరిగి కైవసం చేసుకుంది. అయితే కౌంటింగ్ నాలుగైదు రౌండ్లు వరకు చార్మినార్, బహదూర్‌పురా, కార్వాన్ సెగ్మెంట్‌లలో బీజేపీ ఎంఐఎంకు గట్టిపోటినిచ్చింది. మరోసారి నాంపల్లిలో కాంగ్రెస్, ఎంఐఎం మధ్యే పోటీ సాగింది. ఇక గోషామహల్‌లో ఎప్పటిలాగే బీజేపీ అభ్యర్థి రాజాసింగ్‌కు అక్కడి ప్రజలు పట్టం కట్టారు.

నగరం నలువైపులా అభివృద్ధి..సుస్థిరమైన ప్రభుత్వమే!

తెలంగాణలోని మెజార్టీ జిల్లాల్లో కాంగ్రెస్ తన హవా కొనసాగించినా.. నగర పరిధిలో మాత్రం డీలా పడింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటును బీజేపీ భారీగా చీల్చటంతో ఆ ప్రభావం కాంగ్రెస్‌పై పడింది. అలాగే హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధి, సుస్థిరమైన ప్రభుత్వం లేకపోతే నష్టపోతామని వ్యాపారులు, వివిధ రంగాల వృత్తి నిపుణులు భావించటమూ కాంగ్రెస్ దూకుడుకు అడ్డుకట్ట వేసిందని రాజకీయ విశ్లేషకులు అంచనా. గత ఎన్నికల్లో గెలిచిన స్థానాలను బీఆర్ఎస్ దాదాపుగా ఈసారి కూడా నిలబెట్టుకుంది.

గత పదేండ్లలో గ్రేటర్ వ్యాప్తంగా ఎస్ఆర్‌డీపీ ఆధ్వర్యంలో నూతన ప్లైఓవర్లు, అండర్ పాస్‌లు, సిటీ నలుమూలల అభివృద్ధి కావడమూ కలిసోచ్చింది. ఇక నగరంలో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చి.. సుమారు 65 వేలకు పైగా ఇండ్లను పేదలకు అందించారు. మరోసారి అధికారంలోకి వస్తే నగరంలో మరో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇళ్లనూ ఇస్తామని హామీ ఇవ్వడంతో ఇదంతా బీఆర్ఎస్‌కు జంటనగరాల పరిధిలో సీట్లు దక్కించుకోవటానికి కారణమైంది. జంటనగరాల్లో అన్ని ప్రాంతాల వారు సురక్షితంగా ఉండటంతో పాటు నిరంతర విద్యుత్, తాగునీరు, ప్రజా రవాణా వంటి అంశాలు బీఆర్ఎస్‌కు ప్రజల్ని దగ్గర చేశాయి. పచ్చదనం పెంచటంతో పాటు జీహెచ్ఎంసీ పరిధిలో సదుపాయాలు ఓటర్లను ఆకట్టుకున్నట్టు తెలుస్తోంది. ధరణి పోర్టల్, నిరుద్యోగ సమస్య, ధరణి పోర్టల్, కాలేశ్వరం లాంటి ప్రాజెక్టుల్లో లక్షల కోట్ల అవినీతి, ఇసుక మాఫీయా, దళితబంధు, షాదీముబారక్, బీసీబంధు, కౌలు రైతులకు చోటు లేని రైతుబంధు పథకాలు దెబ్బతీశాయి. ఇక చివరగా స్పష్టమైన మెజారిటీతో రాష్ట్రమంతా కాంగ్రెస్ వేవ్ ఉండడం ప్రధాన కారణం.



బీఆర్ఎస్‌కే సెటిలర్లు మద్దతు..!

రాష్ట్రమంతా కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించినా.. హైదరాబాద్‌లో మాత్రం కారు జోరు చూపించింది. ఏపీ ప్రభావం ఉన్న ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటగా.. హైదరాబాద్‌తో పాటు నగర శివారు నియోజకవర్గాల్లో మాత్రం గులాబీ పార్టీకే ఓటర్లు మద్దతు తెలిపారు. కూకట్‌పల్లి, శేరిలింగపల్లి, ఎల్బీనగర్, జూబ్లీహిల్స్‌తో పాటు సెటిలర్స్ ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు పూర్తి మద్దతు రావటానికి సెటిలర్స్ ఓట్లే కారణమని విశ్లేషకులు అంచనా. ఓవైపు.. తెలుగు దేశం పార్టీ ఎన్నికలకు దూరంగా ఉంటూ కాంగ్రెస్‌కు సపోర్ట్ చేస్తున్నట్టు ప్రకటించటంతో పాటు.. జనసేన పార్టీ బీజేపీతో కలిసి పోటీ చేసినప్పటికీ.. సెటిలర్స్ మాత్రం బీఆర్ఎస్ పార్టీకే మద్దతు తెలపటం గమనార్హం. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలు ఎఫెక్ట్ చూపుతాయని భావించినా.. కానీ.. నగరంలో జరిగిన అభివృద్ధి, శాంతి భద్రతలు, పెట్టుబడులు లాంటి అంశాలను దృష్టిలో పెట్టుకున్న సెటిలర్స్..బీఆర్ఎస్‌కే మద్దతు తెలిపినట్టు ఫలితాల్లో స్పష్టంగా కనిపించాయి. సెటిలర్స్ ఎక్కువగా ఉన్న అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు.. ప్రత్యర్థులపై భారీ మెజార్టీతోనే గెలుపొందటమే అందుకు నిదర్శనం.

మజ్లీస్ ఏడుకు ఏడు సీట్లలో గెలుపు

మజ్లిస్ పార్టీ తన కంచుకోటకు బీటలు వారకుండా కాపాడుకుంది. చార్మినార్, చాంద్రాయణగుట్ట, యాకుత్‌పుర, కార్వాన్, మలక్‌పేట, బహదూర్‌పుర, నాంపల్లి సెగ్మెంట్లలో తిరిగి పాగా వేసింది. అయితే ఈసారి నగర శివారు ప్రాంత నియోజక వర్గమైన రాజేంద్రనగర్ సెగ్మెంట్ నుంచి మందగరి స్వామి యాదవ్ పోటీ చేసినప్పటికీ అక్కడ సిట్టింగ్ బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్ మరోసారి విజయం సాధించారు. కానీ ఇక్కడ ముస్లిం ఓటర్లు 48 శాతం ఉండటం, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, బీఎస్పీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఓట్లు చీల్చుకుంటే మజ్లిస్ పార్టీ అభ్యర్థి సునాయసంగా గెలుపు అవకాశాలు ఉండేవి. కానీ అనుహ్యంగా రెండో స్థానంలో బీజేపీ అభ్యర్థి నిలిచారు. ఇక చాంద్రాయణగుట్ట, చార్మినార్, యాకుత్‌పుర, బహదూర్‌పుర, మలక్‌పేట, కార్వాన్ సెగ్మెంట్లలో మజ్లిస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. హెూరాహెూరీ పోరులో నాంపల్లి సెగ్మెంట్‌ను మజ్లిస్ మళ్లీ కైవసం చేసుకుంది. బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీలకు డిపాజిట్లు రాకుండా చేశారు.

హైదరాబాద్ జిల్లా సమాచారం

1.మలక్‌పేట్
మొత్తం ఓట్లు : 6,37,838
గెలిచినఅభ్యర్థి ఓట్లు: 1,86,017(అహ్మద్‌బాలాల, ఎంఐఎం)
ఓడిన అభ్యర్థి ఓట్లు : 1,52,598 (షేక్ అక్బర్, కాంగ్రెస్)
ఆధిక్యం : 33,419

2.యాకుత్‌పురా
మొత్తం ఓట్లు : 316666
గెలిచిన అభ్యర్థి ఓట్లు : 36174
(జాఫర్ హుస్సేన్, ఎంఐఎం)
ఓడిన అభ్యర్థి ఓట్లు : 34044
(అంజదుల్లాఖాన్, ఎంబీటీ)
ఆధిక్యం : 2130

3. కార్వాన్
మొత్తం ఓట్లు :
గెలిచిన అభ్యర్థి ఓట్లు : (కౌసర్ మోహినుద్దీన్, ఎంఐఎం)
ఓడిన అభ్యర్థి ఓట్లు : (అమర్‌సింగ్, బీజేపీ)
ఆధిక్యం : 83,388

4. నాంపల్లి
మొత్తం ఓట్లు : 2,79,353
గెలిచిన అభ్యర్థి ఓట్లు : 62,063
(మాజీద్ హుస్సేన్, ఎంఐఎం)
ఓడిన అభ్యర్థి ఓట్లు : 59,888
(ఫిరోజ్ ఖాన్, కాంగ్రెస్)
ఆధిక్యం : 2175

5.చాంద్రాయణగుట్ట
మొత్తం ఓట్లు : 337815
గెలిచిన అభ్యర్థి ఓట్లు : 99545
(అక్బరుద్దీన్ ఓవైసీ, ఎంఐఎం)
ఓడిన అభ్యర్థి ఓట్లు : 18078
(ముప్పిడి సీతారాం రెడ్డి, బీఆర్ఎస్)
ఆధిక్యం 81663

6. బహదూర్‌పురా
మొత్తం ఓట్లు : 316666
గెలిచిన అభ్యర్థి ఓట్లు : 89451
(మొహమ్మద్ ముబీన్, ఎంఐఎం)
ఓడిన అభ్యర్థి ఓట్లు : 22424
(ఇనాయత్ అలీ బాక్రీ, బీఆర్ఎస్)
ఆధిక్యం : 67025

7.చార్మినార్
మొత్తం ఓట్లు : 226117
గెలిచిన అభ్యర్థి ఓట్లు : 49002
(జుల్పీకర్ అహ్మద్ అలీ, ఎంఐఎం)
ఓడిన అభ్యర్థి ఓట్లు : 26144
(మెఘారాణి అగర్వాల్, బీజేపీ)
ఆధిక్యం : 22858

8.గోషామహల్
మొత్తం ఓట్లు : 2,70,623
గెలిచిన అభ్యర్థి ఓట్లు : 79,951(రాజాసింగ్, బీజేపీ)
ఓడిన అభ్యర్థి ఓట్లు : 58,639
(నందకిషోర్ వ్యాస్, బీఆర్ఎస్):
ఆధిక్యం : 21,457

9. కంటోన్మెంట్
మొత్తం ఓట్లు : 1,24,064
గెలిచిన అభ్యర్థి ఓట్లు : 58 9 11 (లాస్య నందిత, బీఆర్ఎస్)
ఓడిన అభ్యర్థి ఓట్లు : 41,757 (శ్రీ గణేష్, బీజేపీ)
ఆధిక్యం : 17,164

10. సికింద్రాబాద్
మొత్తం ఓట్లు : 2,62,517
గెలిచిన అభ్యర్థి ఓట్లు : 78,223 (టి.పద్మారావు బీఆర్ఎస్)
ఓడిన అభ్యర్థి ఓట్లు : 32,983 (ఆదం సంతోష్ కుమార్ కాంగ్రెస్)
ఆధిక్యం : 45,240

11.అంబర్‌పేట్
మొత్తం ఓట్లు : 2,77,103
గెలిచిన అభ్యర్థి ఓట్లు : 74,418 (కాలేరు వెంకటేష్, బీఆర్ఎస్) ఓడిన అభ్యర్థి ఓట్లు : 49,879
(కృష్ణ యాదవ్, బీజేపీ) ఆధిక్యం : 24,537


12. సనత్‌నగర్
మొత్తం ఓట్లు : 2,49,022
గెలిచిన అభ్యర్థి ఓట్లు : 72557
(తలసాని శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్)
ఓడిన అభ్యర్థి ఓట్లు : 30730 (మర్రి శశిధర్ రెడ్డి, బీజేపీ)
ఆధిక్యం : 41827

13. ముషీరాబాద్
మొత్తం ఓట్లు : 3,01788
గెలిచిన అభ్యర్థి ఓట్లు : 75207 (ముఠా గోపాల్ బీఆర్ఎస్)
ఓడిన అభ్యర్థి ఓట్లు : 37410 (అంజన్ కుమార్ యాదవ్, కాంగ్రెస్)
ఆధిక్యం : 37,797

14. జూబ్లీహిల్స్
మొత్తం ఓట్లు : 3,85,287
గెలిచిన అభ్యర్థి ఓట్లు : 80549
(మాగంటి గోపినాథ్, బీఆర్ఎస్)
ఓడిన అభ్యర్థి ఓట్లు : 64212 (మహమ్మద్ అజహరుద్దీన్, కాంగ్రెస్) ఆధిక్యం : 16,337

15. ఖైరతాబాద్
మొత్తం ఓట్లు : 2,89,558
గెలిచిన అభ్యర్థి ఓట్లు : 67165
(దానం నాగేందర్, బీఆర్ఎస్)
ఓడిన అభ్యర్థి ఓట్లు : 45061(విజయారెడ్డి, కాంగ్రెస్)
ఆధిక్యం : 22,104

ఎల్బీనగర్‌లో పనిచేయని సెంటిమెంట్



నవతెలంగాణ - హయత్‌నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో ఒక పార్టీకి చెందిన కార్పొరేటర్లు నిండా ఉంటే ఆ పార్టీ గెలుస్తుందా..! అని నవ తెలంగాణలో ప్రచురితమైంది. ఈ ఎన్నికల ఫలితాలతో ఆ సెంటిమెంట్ పని చేయదని తేలింది. 2009లో ఏర్పాటు అయిన ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నపుడు అదే సంవత్సరంలో 7గురు టీడీపీ కార్పొరేటర్లు గెలుపొందారు. 2014లో టీడీపీ ఎమ్మెల్యేగా ఆర్.కృష్ణయ్య ఉన్నప్పుడు 11మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు గెలిచారు. 2018లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా సుధీర్ రెడ్డి గెలిచినప్పుడు 11మంది బీజేపీ కార్పొరేటర్లు గెలుపొందారు. కాబట్టి నిండా కార్పొరేటర్లు ఉంటే ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని ఎల్బీనగర్ ఓటర్లు గెలిపించిన దాఖలాలు లేవని మరో సారి రుజువు అయిందని చెప్పవచ్చు

తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి మూడు సార్లు ఎల్బీనగర్‌లో ఎన్నికలు జరగ్గా.. రెండు సార్లు (బీఆర్ఎస్ నుండి ముద్దగౌని రామ్ మోహన్ గౌడ్) బీఆర్ఎస్ అభ్యర్థి ఓటమి పాలయ్యారు.


ఎల్బీనగర్‌లో సెంటిమెంట్ పనిచేస్తుందా..!

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిన దేవి రెడ్డి సుధీర్ రెడ్డి..బీఆర్ఎస్ నుండి గెలుపొందారు. దీంతో ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ బోణి కొట్టిందని చెప్పవచ్చు. ఇప్పటి వరకు మూడు సార్లు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి గెలుపొందారు.

తెలంగాణలో
సీపీఎస్ పోయి ఓపీఎస్ వస్తది

- ఓల్డ్ పెన్షన్ సాధన సమితి సంఘం రాష్ట్ర కన్వీనర్ బియ్యం సంతోష్ కుమార్



నవతెలంగాణ - ధూల్ పేట్

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల సీపీఎస్ పోయి ఓపీఎస్ విధానం మళ్ళీ వస్తదని ఓల్డ్ పెన్షన్ సాధన సమితి సంఘం రాష్ట్ర కన్వీనర్ బియ్యం సంతోష్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ దేశంలోని చాలా రాష్ట్రాలలో ఓపీఎస్(పాత పెన్షన్ విధానం)ను అమలు చేసింది కాంగ్రెస్ పార్టీయే అని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఆ విధానాన్ని రద్దు చేస్తూ.. పెన్షనర్లకు అన్యాయం చేసిందన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో సీపీఎస్ పద్ధతిని అంతం చేసి, తిరిగి ఓపీఎస్‌ను అమల్లోకి తీసుకువస్తుందని అన్నారు.

అయోమయంలో ఎల్బీనగర్ ప్రజలు

నవతెలంగాణ - హయత్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గ ఓటర్లు అయో మయంలో పడ్డారని చెప్పవచ్చు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ, ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బీఆర్ఎస్, ఎల్బీనగర్‌లో 9 మంది బీజేపీ పార్టీ కార్పొరేటర్లుగా ఉండడం విశేషం. దీంతో నియోజకవర్గ అభివృద్ధి ఎలా జరుగుతుందో నని అయోమయంలో ప్రజలు ఉన్నారని చెప్పవచ్చు.



మహేశ్వరం ప్రజా తీర్పు సబితమ్మకే..

నవతెలంగాణ - బడంగ్ పేట్

ఈ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం ప్రజా తీర్పు సబిత్మకు అనుకూలంగా ఇచ్చారు. దీంతో 5వ సారి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. ఈ మేరకు ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి సూంజ్ కుమార్ గెలుపు పత్రాన్ని సబితా ఇంద్రారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తన గెలుపు కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరంలో ముచ్చటగా మూడోసారి సబితమ్మ విజయం..

నవతెలంగాణ - మీర్ పేట్

ఎన్నికలు..పార్టీలు ఏవైనా ఓటమి ఎరగని నేత మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి. చేవెళ్ల నుండి రెండు సార్లు, మహేశ్వరం నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి.. ముచ్చటగా మూడు సార్లు కీలక మంత్రి పదవుల బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలిసారిగా మహిళ హెూంశాఖ, భూ గనుల శాఖ, విద్యాశాఖ మంత్రిగా ప్రజల్లో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి, నియోజకవర్గ అభివృద్ధి కోసం అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ ఎన్నికల్లో మొదటి రౌండ్ నుండి చివరి వరకు సమీప బీజేపీ అభ్యర్థి అందేలా శ్రీరాములుపై ఆధిక్యం కొనసాగిస్తూ విజయం సాధించారు. మహేశ్వరం నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 546577 ఉన్నారు. 302576 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దాంట్లో ప్రధాన పార్టీలు కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి(కెఎల్‌ఆర్) - 70515, బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు - 99096 ఓట్లు రాగా..బీఆర్ఎస్ అభ్యర్థి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి 125416 ఓట్లతో 26320 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు.



తొలిసారిగా ఎల్బీనగర్ గడ్డపై గులాబీ జెండా



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఘనవిజయం సాధించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఎల్బీనగర్ గడ్డపైన గులాబీ జెండా ఎగిరింది. ఎన్నికల్లో ఎత్తుగడలు వేయడం, ప్రత్యార్థులను చిత్తు చేయడం సుధీర్ రెడ్డికి తిరుగులేదని మరోసారి నిరూపించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాసం వద్ద సుధీర్ రెడ్డి భార్య కమలా సుధీర్ రెడ్డి తన అభిమానులతో సంబరాలు జరుపుకున్నారు.



సుధీర్ రెడ్డి గెలుపుతో బాణాసంచా కాల్చిన ఎరుకల సంఘం నేతలు



నవతెలంగాణ - హయత్‌నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా మూడో సారి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గెలుపొందారు. సుధీర్ రెడ్డికి మద్దతుగా ఆదివారం ఎరుకల నాంచారమ్మ బస్తీలో వనం గంగయ్య ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. తదనంతరం గంగయ్య మాట్లాడుతూ ఎల్బీనగర్ అభివృద్ధికి, మా ఎరుకల కుల సంఘానికి ఇచ్చిన వాగ్దానాల మేరకే సుధీర్ రెడ్డిని గెలిపించామని తెలిపారు. మా ప్రాంతాల్లో స్మశాన వాటిక, కమ్యూనిటీ హాల్, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని మరో సారి విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట వెంకన్న, భిక్షపతి, గంగయ్య, బిచ్చమ్మ, మైసమ్మ, సారమ్మ, నాగయ్య, ఈరయ్య, పోచమ్మ ముత్యాలమ్మ తదితరులు ఉన్నారు.

కొసనం ఆధ్వర్యంలో విజయోత్సవ సభ



ఎల్బీనగర్‌లో మూడో సారి ఎమ్మెల్యేగా గెలుపొందిన దేవి రెడ్డి సుధీర్ రెడ్డి గెలుపు సందర్భంగా మన్సూరాబాద్ బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మి ఆధ్వర్యంలో లెక్చరర్స్ కాలనీ వద్ద బాణా సంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ ఎల్బీనగర్ ప్రజలు మరోసారి అభివృద్ధికి పట్టం కట్టారని హర్షం వ్యక్తం చేశారు. ఆమె వెంట ధనలక్ష్మి, మౌనిక, చంద్రకళ, కల్యాణి, మాధవి, సతీష్, పుణ్య రెడ్డి, పెద్ద రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేసిన సుధీర్ రెడ్డి..



తెలంగాణ కోసం మలి దశ ఉద్యమంలో ఎల్బీనగర్‌లో అమరుడైన శ్రీకాంతాచారి విగ్రహానికి ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట భాస్కర్ ఉన్నారు.

సీపీఎస్ రద్దుకే ఉద్యోగుల మద్దతు

ఓపీఎస్‌ను పునరుద్ధరిస్తామన్న కాంగ్రెస్

- ఒకటో తేదీన జీతాలిస్తామంటూ హామీ
- సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వం
- 5 శాతం ఐఆర్ ఇచ్చి అవమానించిందనే అభిప్రాయం
- సకాలంలో డీఏలు ఇవ్వకుండా జాప్యం
- పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో హస్తానికే అధికం


(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) రద్దు చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీకే ఉద్యోగులు, ఉపాధ్యాయులు మద్దతుగా నిలిచారు. పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్) పునరుద్ధరిస్తామంటూ హామీ ఇవ్వడంతో ఎక్కువ మంది ఓటేశారు. పోస్టల్ బ్యాలెట్లలోనూ ఇది రుజువైంది. 109 నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో కాంగ్రెస్ పార్టీకి అధికంగా రావడమే ఇందుకు నిదర్శనం. హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఢిల్లీ, పంజాబ్ ప్రభుత్వాలు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాయి. రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వమే సీపీఎస్‌ను రద్దు చేసింది. తాజాగా కర్ణాటకలోనూ కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. దీంతో తెలంగాణలో సీపీఎస్ రద్దు అంశం ఉద్యోగులు, ఉపాధ్యాయులను ఆకర్షించింది. అధికారంలోకి వస్తే సీపీఎస్‌ను రద్దు చేసే అవకాశముండడంతో కాంగ్రెస్ పార్టీకి వారు మంది మద్దతుగా నిలిచారు. 'ప్రభుత్వ ఉద్యోగులందరికీ పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను వెంటనే చెల్లిస్తాం. మొదటి తేదీన జీతాలు అందేలా చర్యలు తీసుకుంటాం. 317 జీవోను సమీక్షించి బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తాం. బదిలీలను ఏటా వేసవి కాలంలోనే చేపడతాం. కొత్త పీఆర్సీని ప్రకటించి ఆర్నెల్లలోపు సిఫారసులను అమలు చేస్తాం. ఉద్యోగుల కాంట్రిబ్యూషన్‌తో అన్ని రకాల జబ్బులకు, అన్ని ఆస్పత్రుల్లో వైద్య అందేలా ఆరోగ్య కార్డులను జారీ చేస్తాం. ఫీల్డ్ అసిస్టెంట్లకు, ఆశావర్కర్లకు, ఐకేపీ ఉద్యోగులకు తక్షణమే వేతనాలను పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తాం. అర్బన్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీం కింద 150 రోజులకు పెంచుతూ కనీస వేతనాన్ని రూ.350లకు పెంచుతాం.'అంటూ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీలిచ్చింది. దీంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులను ఆ

బీఆర్ఎస్ పట్ల వ్యతిరేకత

అధికార బీఆర్ఎస్ పట్ల ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నది. మాటల్లోనే ఎంప్లాయి ఫ్రెండ్లీ ప్రభుత్వం... చేతల్లో ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంభించడాన్ని తప్పుపట్టారు. మంత్రులు, అధికారులకు పలుమార్లు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు వినతిపత్రాలు సమర్పించారు. అయినా ప్రభుత్వ వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదు. దీంతో పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో ఎక్కువ మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు బీఆర్ఎస్ పార్టీకి ఓటేయకపోవడమే ఇందుకు నిదర్శనం. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించకపోవడంతో ప్రభుత్వ తీరుపట్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు గుర్రుగా ఉన్నారు. మూడు డీఏలను పెండింగ్‌లో ఉంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. రెండో పీఆర్సీ కమిటీ ఏర్పాటును స్వాగతిస్తూనే ఐదు శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించడాన్ని అవమానకరంగా భావించారు. జీపీఎఫ్, మెడికల్ బిల్లులు, సరెండర్ లీవులు వంటి బిల్లులకు సంబంధించిన డబ్బులు చెల్లించడంలో నెలల తరబడి పెండింగ్‌లో ఉండడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. 317 జీవో బాధితులు, భార్యాభర్తలను ఒకే జిల్లాకు కేటాయించడం, బదిలీలు, పదోన్నతులు చేపట్టకపోవడం ఉపాధ్యాయుల్లోనూ తీవ్ర వ్యతిరేకత ఉన్నది. బీఆర్ఎస్ ఓటమికి ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో ఉన్న వ్యతిరేకత కూడా ప్రధాన కారణంగా ఉన్నది.

మంత్రినే ఓడించి.. తొలి ఎన్నికల్లోనే సత్తా..

- చరిత్ర సృష్టించిన 'యశస్విని'
- పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా



నవతెలంగాణ-పాలకుర్తి

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి 26 ఏండ్ల యశస్వినిరెడ్డి విజయం సాధించి చరిత్రను సృష్టించారు. సమీప ప్రత్యర్థి, బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై అనూహ్యంగా బరిలోకి దిగిన యశస్వినిరెడ్డి.. తొలి ఎన్నికలోనే సత్తా చాటారు. పాలకుర్తి నియోజకవర్గం గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను మొట్టమొదటిసారిగా ఎగురవేసి ఆదర్శంగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఝాన్సీ రెడ్డి టిక్కెట్టు ఆశించగా.. భారత పౌరసత్వం రాకపోవడంతో ఆమె కోడలు యశస్విని రెడ్డిని రాజకీయ రంగ ప్రవేశం చేయించారు. కాగా, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఝాన్సీ రెడ్డికి పౌరసత్వం రాకుండా అడ్డుకోవడంతో పాటు యశస్విని రెడ్డి నామినేషన్ తిరస్కరణకు అనేక కుట్రలు చేశారు. అయినా నియోజకవర్గ ప్రజల అండదండలతో మరింత పట్టుదలతో ప్రచారం నిర్వహించి చివరకు విజయం సాధించారు. రాష్ట్రంలోనే అతి చిన్న వయసురాలిగా పేరుపొందారు. కాగా, 2018లో బీటెక్ పూర్తి చేసిన యశస్విని రెడ్డి.. వివాహం అనంతరం అమెరికా వెళ్లిపోయారు. అక్కడ కొంతకాలం రియల్‌ఎస్టేట్ సంస్థలో పనిచేశారు.

హమీదాబాయికి కోఠి ప్రేక్షకులకు సులభంగా కనెక్ట్ అవుతుంది.. హిమానీ శివపురి

నవతెలంగాణ-హైదరాబాద్



హమీదాబాయి కి కోఠి నేపథ్యం దక్షిణ-భారత ప్రేక్షకులకు కూడా సులభంగా కనెక్ట్ అవుతుందని హిమానీ శివపురి చెప్పారు. తన సంగీత వారసత్వాన్ని కాపాడుకోవడానికి పోరాడుతున్న ఒక క్లాసికల్ ప్యూరిస్ట్ కథ భాషా అవరోధాలను దాటి భారోద్వేగాలను తాకుతుందని ఆమె నమ్ముతున్నారు. జీ థియేటర్ వారు మరాఠీ నాటక రచయిత అనిల్ బర్వే ప్రసిద్ధ నాటకం హమీదాబాయి కి కోఠిని తెలుగులోకి అనువదించారు. దక్షిణ భారత ప్రేక్షకులు ఈ తరహా కథతో సులభంగా కనెక్ట్ అవుతారా అనే ఆసక్తికరమైన ప్రశ్నకు, టెలిప్లేలో టైటిల్ పాత్రను పోషించిన హిమానీ శివపురి మాట్లాడుతూ.. ఈ టెలిప్లే నేపథ్యం దక్షిణ-భారత ప్రేక్షకులతో కూడా సులభంగా కనెక్ట్ అవుతుందన్నారు. ఈ నాటకం మరాఠీ థియేటర్ గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుందని హిమానీ చెబుతూ.. 1978లో రాసినప్పటికీ, డిజిటల్ యుగంలో కూడా ఈ నాటకం సంబంధితంగా ఉందన్నారు. నిజమైన కళాకారులు తక్కువ విలువను కలిగి ఉన్నారని హమీదాబాయి నమ్మకం లోతుగా కదిలిస్తుందన్నారు. కొంతమంది కళాకారులు ప్రజాదరణ లేదా డబ్బు కోసం రాజీ పడతారు. కానీ ఆమె అలా చేయదు. ఒక కళాకారుడి పోరాటం ఏ యుగంలోనైనా ఒకేలా ఉంటుందని తాను భావిస్తున్నానని అన్నారు.

అత్యుత్తమ ఎంప్లాయర్ సింక్రోనీకి ఐడబ్ల్యుఈఐ గుర్తింపు

నవతెలంగాణ-హైదరాబాద్

ప్రీమియర్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ అయిన సింక్రోనీ 'కాంస్య' విభాగంలో ఇండియా వర్క్స్ ఈక్వాలిటీ ఇండెక్స్ 2023 టాప్ ఎంప్లాయర్ గుర్తింపు పొందింది. ఈ గౌరవం వైవిధ్యం, సమానత్వం, సమ్మిళితతను ప్రోత్సహించే కార్యక్రమాలను నడిపించడంలో సింక్రోనీ అసాధారణ నాయకత్వాన్ని గుర్తిస్తుంది. ఇండియా వర్క్స్ ఈక్వాలిటీ ఇండెక్స్ (ఐడబ్ల్యుఈఐ) 2023 అనేది భారతదేశంలోని ఎల్జీబీటీ ం ఉద్యోగుల కోసం సమ్మిళిత విధానాలు, అభ్యాసాల కోసం ఒక ఖచ్చితమైన బెంచ్ మార్కింగ్ సాధనం. కేశవ్ సూరి ఫౌండేషన్ సహకారంతో ప్రైడ్ సర్కిల్ ద్వారా అందించబడిన, ఐడబ్ల్యుఈఐ, ఎల్జీబీటీ ం వర్కర్స్ కోసం సమగ్రత, వైవిధ్యంలో ప్రత్యేకంగా నిలిచే సంస్థలను తెలియజేస్తుంది. ఐడబ్ల్యుఈఐ ద్వారా లభించిన ఈ గుర్తింపుతో, ఎల్జీబీటీ ం కమ్యూనిటీకి సింక్రోనీ ఒక తిరుగులేని మద్దతుదారునిగా ఉద్భవించింది. సమ్మిళితత అనేది పాలసీ అమలుకు మించినది అని అంగీకరిస్తూ, అంగీకారం, అవగాహన సంస్కృతిని సృష్టించే కార్యక్రమాలలో కంపెనీ చురుకుగా పాల్గొంటుంది.

రక్తదానంపై అబాట్ అవగాహన ప్రచారం

నవతెలంగాణ-హైదరాబాద్

భారతదేశం గణనీయంగా పురోగమిస్తున్నప్పటికీ, దేశానికి అవసరమైన రక్త సరఫరాలో ఇప్పటికీ అంతరం ఉంది. ప్రస్తుత గణాంకాల ప్రకారం, భారతదేశానికి ప్రతి సంవత్సరం సగటున 14.6 మిలియన్ల రక్త యూనిట్లు అవసరమవుతాయి. అయితే ఏటా దాదాపు ఒక మిలియన్ యూనిట్ల స్థిరమైన కొరత కలిపిస్తుంది. ఈ సమస్యకు తగిన పరిష్కారాన్ని చూపుతూ, గ్లోబల్ హెల్తేర్ లీడర్ అబాట్ తమ ప్రపంచవ్యాప్త దాతల నియామక ప్రచారం 'బీఈటీ హెచ్1, (బెడ్ 1)ను విస్తరించింది. మొట్టమొదటిసారిగా రక్త దాతల కోసం ప్రచార గీతం 'గివ్ బ్లడ్... గెట్ గుడ్ వైబ్స్ 'ను విడుదల చేసింది. ఈ పాట భారతీయ యువతను రక్తదానం చేసేలా ప్రేరేపించడంతో పాటుగా ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని నిర్మించడానికి సమకాలీనమైన, మెరుగైన విధానంగా రక్తదానంను చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. భారతీయ హిప్-హాప్ కళాకారుడు, రాపర్, గీత రచయిత, రంగస్థల ప్రదర్శనకారుడు ఎంసీ హెడ్డెట్గా పిలువబడే తమోజిత్ ఛటర్జీ స్వరాలు అందించారు.



కామారెడ్డిలో ఓడిన ఉద్దండులు

- కేసీఆర్, రేవంత్‌రెడ్డిని కాదని..
- రమణారెడ్డిని గెలిపించిన ఓటర్లు

నవతెలంగాణ-కామారెడ్డి

ఇద్దరు ఉద్దండులు పోటీ చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా అందరి దృష్టిని కామారెడ్డి నియోజకవర్గం ఆకర్షించింది. అయితే ఇప్పుడు మరింత సంచలనంగా మారింది. కేసీఆర్, రేవంత్‌రెడ్డిని కాదని లోకల్ అభ్యర్థిగా వెంకటరమణారెడ్డికే కామారెడ్డి ప్రజలు పట్టం కట్టారు. దాంతో ఆయన చరిత్ర సృష్టించినట్టు అయింది. సీఎంతో పాటు కాబోయే సీఎం అభ్యర్థిని ఓడించావంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. బీజేపీ అభ్యర్థి వెంకటరమణారెడ్డికి 66,652 ఓట్లు రాగా, కేసీఆర్‌కు 59,911, రేవంత్‌రెడ్డికి 54,916 ఓట్లు వచ్చాయి. 6741 ఓట్ల మెజార్టీతో వెంకటరమణారెడ్డి గెలుపొందారు. తమ స్వగ్రామం కోనాపూర్ అంటూ గంపగోవర్దన్ సూచన మేరకు కామారెడ్డి నుంచి బరిలో నిలుస్తున్నట్టు కేసీఆర్ మొదటి నుంచి చెప్తూ వచ్చారు. అయితే కాంగ్రెస్ అధిష్టానం సూచన మేరకు కేసీఆర్‌పై తాను బరిలో నిలిచినట్టు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అయితే ఇద్దరు నాన్‌లోకల్ వ్యక్తులని, తాను లోకల్ అని ఇక్కడే ఉంటానంటూ బీజేపీ అభ్యర్థి వెంకటరమణారెడ్డి ప్రచారంలో ప్రధానంగా చెప్పుకొచ్చారు. దాంతో పాటు కుల సంఘాల భవనాల నిర్మాణాలకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించారు. తనకు అధికారం లేకున్నా.. ఇన్ని చేస్తున్నా అని, అధికారం ఇస్తే మరింత సేవ చేస్తా అంటూ కేవలం కామారెడ్డి నియోజకవర్గంలో తాను చేపట్టబోయే పనులకు సంబంధించి ప్రత్యేక మ్యానిఫెస్టో ప్రకటించారు. సుమారు రూ.350 కోట్లతో వివిధ పనులు చేపడతా అంటూ ప్రకటించారు. ఎన్నికల ముందు నుంచి ప్రధానంగా రియల్‌ఎస్టేట్‌లో అధికారపార్టీ ఎమ్మెల్యే అక్రమాలపై పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఎన్నికలకంటే ముందు కామారెడ్డి మాస్టర్ ప్లాన్‌పై రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కేసీఆర్ వస్తే ప్రధానంగా రైతుల భూములు లాక్కుంటారని ప్రచారం చేయడంతో స్థానిక రైతులు ఆలోచనలో పడ్డారు. గత రెండు పర్యాయాలుగా ఓడినా ప్రజల వెంట ఉన్నట్టు చెబుతూ వచ్చారు. ఇవన్నీ అనుకూలంగా మారాయి.

తొలి నుంచి రేవంత్ ఆధిక్యం.. చివరల్లో బీజేపీ

కౌంటింగ్ ప్రారంభమైన తొలి రౌండ్ నుంచి రేవంత్‌రెడ్డి సుమారు 3000 వేల ఓట్లతో ఆధిక్యం కనబరుస్తూ వచ్చారు. మొత్తం 19 రౌండ్‌లకు గాను 7 రౌండ్‌లలో ఆధిక్యం కనబరిచారు. అయితే మిగిలిన 12 రౌండ్‌లలో బీజేపీ అభ్యర్థి స్పష్టమైన ఆధిక్యం కనబరిచారు. తొలి పది రౌండ్‌ల వరకు కేసీఆర్ మూడో స్థానానికే పరిమితం కావడం గమనార్హం.

వికారాబాద్‌లో కాంగ్రెస్ క్లీన్‌స్వీప్

- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో..
- కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 5 చోట్ల విజయం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ తన హవా చాటుకుంది. గతంలో ఇక్కడ బలంగా ఉన్న కాంగ్రెస్ మళ్లీ పూర్వ వైభవాన్ని సంపాదించింది. జిల్లాలో మొత్తం 12స్థానాలు ఉంటే కాంగ్రెస్ ఏడు స్థానాలను కైవసం చేసుకుంది. ఐదు చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. అయితే వికారాబాద్ జిల్లాలోని నాలుగు చోట్ల కాంగ్రెస్ క్లీన్‌స్వీప్ చేసింది. గతంలో తాండూర్ తప్పా.. మిగిలినవి బీఆర్ఎస్ సిట్టింగ్ సీట్లు కావడం విశేషం.

ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్, కల్వకుర్తి, వికారాబాద్, కొడంగల్, తాండూర్, పరిగి స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవెళ్ల, ఎల్‌బీనగర్ స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. ఇబ్రహీంపట్నంలో 15 ఏండ్లుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి విజయం సాధిస్తూ వచ్చారు. ఈసారి మాత్రం ఇక్కడ మంచిరెడ్డి కిషన్‌రెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి విజయం సాధించారు. షాద్‌నగర్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌పై కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ విజయం సాధించారు. కల్వకుర్తిలో బీజేపీ అభ్యర్థి ఆచారిపై కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి విజయం సాధించారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఎన్నికల ముందు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఆ వెంటనే టికెట్ దక్కించుకుని విజయం సాధించారు. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్ మూడో స్థానానికి పరిమితమయ్యారు. ఎల్‌బీనగర్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మరోసారి విజయం సాధించారు. ఇక్కడ కాంగ్రెస్ నుంచి మాజీ ఎంపీ మధుయాష్కి పోటీ చేశారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీచినప్పటికీ ఓడిపోయారు. మహేశ్వరంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి మరోసారి విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములుపై మంత్రి గెలుపొందారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్‌ఆర్ మూడో స్థానానికి పరిమితమయ్యారు. రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవెళ్లలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, అరికపూడి గాంధీ, కాలే యాదయ్య మళ్లీ విజయం సాధించారు. అయితే చేవెళ్లలో మాత్రం కాలే యాదయ్య స్వల్ప ఓట్లతో గెలిచారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి బీం భారత్ రీకౌంటింగ్ చేయాలని డిమాండ్ చేశారు.

కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి విజయం

కొడంగల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిపై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సుమారు 32వేల పైచిలుకు మెజార్టీతో గెలుపొందారు. వికారాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌పై మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ విజయం సాధించారు. పరిగిలో బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డిపై కాంగ్రెస్ నేత రామ్మోహన్‌రెడ్డి గెలుపొందారు. తాండూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి విజయం సాధించారు. ఇక్కడ గతంలో రోహిత్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి గెలిచి అనంతరం బీఆర్ఎస్‌లో చేరారు. ఎన్నికల ముందు డీసీసీబీ చైర్మెన్‌గా ఉన్న మనోహర్‌రెడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరి తాండూర్ నుంచి గెలుపొందారు. వికారాబాద్ జిల్లాలో మూడు సిట్టింగ్ స్థానాలను బీఆర్ఎస్ కోల్పోయింది. మొత్తానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పూర్వ వైభవం సాధించగా.. బీఆర్ఎస్ తన ఉనికిని చాటుకుంది.

తగ్గిన కేసీఆర్, హరీశ్‌రావు మెజార్టీ

హరీశ్‌రావు 82308...కేసీఆర్‌కు 45293



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుల మెజార్టీ భారీగా తగ్గింది. గత ఎన్నికల్లో వచ్చిన మెజార్టీతో పోల్చుకుంటే ఈ సారి తక్కువ మెజార్టీయే వచ్చింది. సిద్దిపేటలో హరీశ్‌రావు 1,05,514 ఓట్లు సాధించి ఘన విజయం సాధించారు. సమీప కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణపై హరీశ్‌రావు 82,308 ఓట్ల మెజార్టీ సాధించారు. గత ఎన్నికల్లో 1,18,699 ఓట్ల మెజార్టీ సాధించి తెలుగు రాష్ట్రాల్లో రికార్డు మెజార్టీ సాధించారు. గత మెజార్టీ కంటే ఈ సారి 36,391 ఓట్లు తగ్గాయి. ఇక్కడ పోటీ చేసిన కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ ముగ్గురు అభ్యర్థులు కూడా 20 వేలకు పైగా ఓట్లు పొందారు. దాంతో హరీశ్‌రావు మెజార్టీ బాగా తగ్గింది. గత ఎన్నికల్లో ఈ పార్టీ వాళ్లకు పది వేల ఓట్లు కూడా రాలేదు.

అదే విధంగా గజ్వేల్ నుంచి కేసీఆర్ మూడో సారి కూడా గెలిచారు. ఆయనకు 1,11,684 ఓట్లు వచ్చాయి. సమీప బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌పై 45,031 ఓట్ల మెజార్టీ సాధించారు. గత ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి గెలిచిన ఆయనకు 50 వేల మెజార్టీ వచ్చింది. ఈ సారి ఈటల రాజేందర్ నుంచి గట్టి పోటీ ఉండటంతో కేసీఆర్ మెజార్టీ ఐదు వేలు తగ్గింది.

26 ఏండ్లకే అసెంబ్లీకి ఎన్నిక

- మెడిసిన్‌లో పీజీ చదివిన రోహిత్‌రావు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అతిచిన్న వయసులోనే అసెంబ్లీ మెట్లు ఎక్కిన వారిలో మైనంపల్లి రోహిత్ రావు ఒకరు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కొడుకైన మైనంపల్లి రోహిత్‌రావు విదేశాల్లో వైద్య విద్యలో పీజీ చేశారు. ఆర్నెళ్ల క్రితమే ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. తండ్రి ఎమ్మెల్యేగా గెలిచిన బీఆర్ఎస్‌లో చేరి మెదక్ నియోజకవర్గంలో క్రియాశీలకంగా పనిచేశారు. మైనంపల్లి ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గమంతటా సేవా కార్యక్రమాలు చేశారు. విద్య, వైద్యం కోసం ఆర్థిక సహాయం చేస్తూ ప్రజలకు దగ్గరయ్యారు. బీఆర్ఎస్ టికెట్ ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ చేరిన తండ్రికొడుకులిద్దరికీ టికెట్ వచ్చాయి. దాంతో మైనంపల్లి రోహిత్‌రావు మెదక్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిపై విజయం సాధించారు.

1997 డిసెంబర్ 1న జన్మించిన రోహిత్‌రావు వయసు 26 మాత్రమే. అతి చిన్న వయసులో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నారు.

అభ్యర్థుల మార్పుతో దక్కిన పరువు

అదిలేకే అనేక చోట్ల భారీ మూల్యం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం చవిచూసిన బీఆర్ఎస్ చివరిక్షణంలో తీసుకున్న నిర్ణయాలు ఆ పార్టీ పరువు కొంతమేర కాపాడాయి. ఎన్నికలకు దాదాపు నాలుగు నెలల ముందే కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. అక్కడక్కడా తలెత్తిన అసంతృప్త గళాలను సర్దుబాటుచేసే ప్రయత్నం చేశారు. కాగా దాదాపు సిట్టింగ్ ఎమ్మెల్యేలు అందరికి టకెట్లు ఇస్తామంటూ తొలుత ప్రకటించిన కేసీఆర్, ఆతర్వాత నిర్ణయాలను మార్చుకోవాల్సి వచ్చింది. కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చారు. సుమారు పది నియోజకవర్గాల్లో ఈ తరహా మార్పులు చేపట్టారు. ఇందులో స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి గతంలో రాజయ్య ఎమ్మెల్యేగా ఉండేవారు. కాగా అక్కడి నుంచి కడియం శ్రీహరి పోటీపడటంతో తాటికొండ రాజయ్యను మార్చారు. అక్కడి నుంచి కడియం మరోసారి అసెంబ్లీకి వస్తున్నారు. అలాగే జనగామలో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి స్థానంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి టికెట్ ఇచ్చారు. దీంతో రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించారు. జోగులాంబ-గద్వాల జిల్లాలోని ఆలంపూర్ అభ్యర్థి అబ్రహంను మార్చేసి విజయుడికి టికెట్ ఇవ్వడంతో ఆయన గెలుపొందారు. నర్సాపూర్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి వ్యతిరేకత పెరిగిన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డిని అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో ఇక్కడా విజయం సాధించారు. కోరుట్లలో కల్వకుంట్ల విద్యాసాగర్ స్థానంలో ఆయన కుమారుడు, డాక్టర్ అయిన కల్వకుంట్ల సంజయ్‌ను కొత్త అభ్యర్థిగా బరిలోకి దింపి గెలిపించారు. ఆసిఫాబాద్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆత్రం సక్కుపై స్థానిక పార్టీ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. దీంతో ఆయన స్థానంలో మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మికి టిక్కెట్ ఇవ్వడంతో ఆమె విజయతీరాలకు చేరారు. మెదక్ జిల్లాలో దుబ్బాక నుంచి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అవకాశం ఇవ్వడంతో ఆయన గెలుపొందారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన కత్తిపోటుకు గురవడంతో ఆయనపై సానుభూతి పెరిగి గెలుపు సులువైంది. బోథ్‌లో రాథోడ్ బాబూరావుకు బదులు అనిల్‌జాదవ్‌కు అవకాశం ఇవ్వడంతో అక్కడా విజయం దక్కింది. గ్రేటర్ హైదరాబాద్‌లో పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డికి టికెట్ నిరాకరించారు. ఆయన స్థానంలో బండారి లక్ష్మారెడ్డి అవకాశం ఇవ్వడంతో అక్కడా బీఆర్ఎస్‌కు స్థానిక ఓటర్లు పట్టం కట్టారు. మల్కాజ్‌గిరిలో మైనంపల్లి హనుమంతరావు సీటు కేటాయించినా, ఆయన రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడంతో మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డికి టికెట్ ఇచ్చారు. దీంతో అక్కడా గెలుపు సాధ్యమైంది. కాగా రెండు చోట్ల మాత్రం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యూహం ఫలించలేదు. ఖానాపూర్‌లో రేఖానాయక్ స్థానంలో జాన్సన్ నాయక్, వేములవాడలో ప్రొఫెసర్ రమేష్‌బాబు స్థానంలో చల్మెడ లక్ష్మీ నర్సింహారావుకు సీట్లు కేటాయించగా అక్కడ ప్రత్యర్థులు గెలుపొందారు. కొన్ని చోట్ల స్థానిక పార్టీ శ్రేణుల ఫిర్యాదుల మేరకు అభ్యర్థులను మార్చగా, మరికొన్ని చోట్ల ఇంటెలిజెన్స్ నివేదిక ఆధారంగా తొలగించారు. ఇదిలావుండగా ఇదే నిఘా వ్యవస్థ రాష్ట్రవ్యాప్తంగా 45 మంది అభ్యర్థులను మార్చేసి కొత్త వాళ్లను పెడితే విజయావకాశాలు మరింత మెరుగ్గా ఉంటాయని సూచించింది.

అప్పటికే సమయం మించిపోవడంతో అభ్యర్థులను మార్చేందుకు కేసీఆర్ సాహసించలేదు. ఆ నిర్ణయమే ఇప్పుడు బీఆర్ఎస్ కొంపముంచిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

బీఆర్ఎస్ ఏడు.. కాంగ్రెస్ మూడు

- సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో నలుగురు ఓటమి.. నలుగురు గెలుపు
- తొలిసారి ఎన్నికైన.. రోహిత్‌రావు, సంజీవరెడ్డి
- మాజీ మంత్రులు దామోదర్, సునీతారెడ్డి, ఎంపీ కొత్త గెలుపు
- ఉమ్మడి మెదక్‌లో నిలుపుకున్న కారు.. మెరుగుపడిన కాంగ్రెస్
- సిట్టింగ్ సీటు కోల్పోయిన బీజేపీ
- ప్రభుత్వమొచ్చినా గెల్వని జగ్గారెడ్డి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లాలోని పది అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ ఏడు స్థానాలు దక్కించుకోగా కాంగ్రెస్ మూడు స్థానాలకు సరిపెట్టుకుంది. గత ఎన్నికల్లో ఎనిమిది స్థానాల్లో గెలిచిన బీఆర్ఎస్ ఈ సారి ఏడు స్థానాల్లో విజయం సాధించింది. గతంలో గెలిచిన రెండు సీట్లు కోల్పోయిన బీఆర్ఎస్, మరో రెండు చోట్ల బీజేపీ, కాంగ్రెస్ సిట్టింగ్ సీట్లను దక్కించుకుంది. మెదక్ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయింది. బీజేపీ తన సిట్టింగ్ సీటును కోల్పోగా గజ్వేల్‌లో ఈటల రాజేందర్ ఓటమి పాలయ్యారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు కేసీఆర్, హరీశ్‌రావు, మాణిక్యరావు, మహిపాల్‌రెడ్డి గెలుపొందగా మరో నలుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు జగ్గారెడ్డి, రఘునందన్‌రావు, చంటి క్రాంతికిరణ్, భూపాల్‌రెడ్డి ఓడిపోయారు. మాజీ మంత్రులు దామోదర రాజనర్సింహ, సునీతాలక్ష్మారెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపొందారు. రోహిత్‌రావు, సంజీవరెడ్డి ఇద్దరు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా సీనియర్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఓటమిపాలయ్యారు.

మెజార్టీ తగ్గిన కేసీఆర్, హరీశ్

సిద్దిపేట జిల్లాలో మూడు స్థానాల్లోనూ బీఆర్ఎస్ గెలిచింది. గజ్వేల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మాజీ సీఎం కేసీఆర్.. బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌పై 45283 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. సిద్దిపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి హరీశ్‌రావు జైత్ర యాత్రను సాగించారు. తన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి హరికృష్ణపై 82,308 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అయితే గత ఎన్నికల కంటే ఈ సారి ఎన్నికల్లో వారిద్దరికీ మెజార్టీ తగ్గింది. దుబ్బాకలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి.. బీజేపీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్‌రావుపై విజయం సాధించారు.

తొలిసారి రోహిత్ విజయం

మెదక్ జిల్లాలో రెండు స్థానాలుండగా ఒకటి బీఆర్ఎస్, మరొకటి కాంగ్రెస్ దక్కించుకున్నాయి. మెదక్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు తొలిసారి పోటీ చేయగా.. తన ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిపై విజయం సాధించారు. నర్సాపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి విజయం సాధించారు.

గెలిచిన అభ్యర్థులు

1. సిర్పూర్
అభ్యర్థి : పాల్వాయి హరీష్‌బాబు
సమీప అభ్యర్థి : కోనేరు కోనప్ప
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 63043
మెజార్టీ : 3043

2. చెన్నూర్ (ఎస్సీ)
అభ్యర్థి : వివేక్ వెంకటస్వామి
సమీప అభ్యర్థి : బాల్క సుమన్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 87541
మెజార్టీ : 37515

3. బెల్లంపల్లి (ఎస్సీ)
అభ్యర్థి : గడ్డం వినోద్
సమీప అభ్యర్థి : దుర్గం చిన్నయ్య
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 82217
మెజార్టీ : 36878

4. మంచిర్యాల
అభ్యర్థి : ప్రేమ్‌సాగర్‌రావు
సమీప అభ్యర్థి : రఘునాథ్‌రావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 105486
మెజార్టీ : 66116

5. ఆసిఫాబాద్ (ఎస్టీ)
అభ్యర్థి : కోవలక్ష్మీ
సమీప అభ్యర్థి : శ్యాంనాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 82,951
మెజార్టీ : 22832

6. ఖానాపూర్ (ఎస్టీ)
అభ్యర్థి : వెడ్మ బొజ్జు
సమీప అభ్యర్థి : జాన్సన్ నాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 53921
మెజార్టీ : 4289

7. ఆదిలాబాద్
అభ్యర్థి : పాయల్ శంకర్
సమీప అభ్యర్థి : జోగు రామన్న
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66468
మెజార్టీ : 6147

8. బోథ్ (ఎస్టీ)
అభ్యర్థి : అనిల్ జాదవ్
సమీప అభ్యర్థి : సోయం బాపురావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 76297
మెజార్టీ : 23023

9. నిర్మల్
అభ్యర్థి : ఏలేటి మహేశ్వర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ఇంద్రకరణ్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 106400
మెజార్టీ : 50,703

10. ముధోల్
అభ్యర్థి : రామారావు పటేల్
సమీప అభ్యర్థి : విఠల్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 97501
మెజార్టీ : 15489

11. ఆర్మూర్
అభ్యర్థి : పైడి రాకేశ్‌రెడ్డి
సమీప అభ్యర్థి : పొద్దుటూరి వినయ్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,658
మెజార్టీ : 29,669

12. బోధన్
అభ్యర్థి : పి.సుదర్శన్‌రెడ్డి
సమీప అభ్యర్థి : షకీల్ ఆమేర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66,963
మెజార్టీ : 3,062

13. జుక్కల్ (ఎస్సీ)
అభ్యర్థి : తోట లక్ష్మీకాంతారావు
సమీప అభ్యర్థి : హన్మంత్‌షిండే
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 64,489
మెజార్టీ : 1,152

14. బాన్సువాడ
అభ్యర్థి : పోచారం శ్రీనివాస్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ఏనుగు రవీందర్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 76,278
మెజార్టీ : 23,464

15. ఎల్లారెడ్డి
అభ్యర్థి : మదన్‌మోహన్‌రావు
సమీప అభ్యర్థి : జాజాల సురేందర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 86,989
మెజార్టీ : 24,001

16. కామారెడ్డి
అభ్యర్థి : వెంకటరమణారెడ్డి
సమీప అభ్యర్థి : కేసీఆర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66,652
మెజార్టీ : 6,741

17. నిజామాబాద్ (అర్బన్)
అభ్యర్థి : ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త
సమీప అభ్యర్థి : షబ్బీర్‌అలీ
పోలైన ఓట్లు : 1,84,332
వచ్చిన ఓట్లు : 75,240
మెజార్టీ : 15,387

18. నిజామాబాద్ (రూరల్)
అభ్యర్థి : రేకులపల్లి భూపతిరెడ్డి
సమీప అభ్యర్థి : బాజిరెడ్డి గోవర్ధన్
పోలైన ఓట్లు : 1,95,018
వచ్చిన ఓట్లు : 78,378
మెజార్టీ : 21,963

19. బాల్కొండ
అభ్యర్థి : వేముల ప్రశాంత్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ముత్యాల సునీల్‌కుమార్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 70,417
మెజార్టీ : 4,553

20. కోరుట్ల
అభ్యర్థి : డాక్టర్ కే.సంజయ్
సమీప అభ్యర్థి : ధర్మపురి అర్వింద్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,115
మెజార్టీ : 10,305

21. జగిత్యాల్
అభ్యర్థి : డాక్టర్.సంజయ్
సమీప అభ్యర్థి : టీ.జీవన్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 70,243
మెజార్టీ : 15,822

22. ధర్మపురి (ఎస్సీ)
అభ్యర్థి : అడ్లూరిలక్ష్మణ్‌కుమార్
సమీప అభ్యర్థి : కొప్పుల ఈశ్వర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 91,393
మెజార్టీ : 22,039

23. రామగుండం
అభ్యర్థి : మక్కాన్‌సింగ్‌ఠాకూర్
సమీప అభ్యర్థి : కోరుకంటి చందర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 92,227
మెజార్టీ : 56,794

24.మంథని
అభ్యర్థి : దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
సమీప అభ్యర్థి : పుట్టమధు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,03,822
మెజార్టీ : 31,380

25. పెద్దపల్లె
అభ్యర్థి : విజయరమణరావు
సమీప అభ్యర్థి : దాసరి మనోహర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,18,888
మెజార్టీ : 55,108

26. కరీంనగర్
అభ్యర్థి : గంగుల కమలాకర్
సమీప అభ్యర్థి : బండిసంజయ్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 90,438
మెజార్టీ : 3,169

27. చొప్పదండి (ఎస్సీ)
అభ్యర్థి : మేడిపల్లి సత్యం
సమీప అభ్యర్థి : సుంకెరవిశంకర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 90,395
మెజార్టీ : 37,439

28. వేములవాడ
అభ్యర్థి : ఆదిశ్రీనివాస్
సమీప అభ్యర్థి : లక్ష్మీనర్సింహరావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 71,451
మెజార్టీ : 14,581

29. సిరిసిల్లా
అభ్యర్థి : కేటీఆర్
సమీప అభ్యర్థి : కేకే మహేందర్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 89,244
మెజార్టీ : 29,687

30. మానకొండూరు
అభ్యర్థి : కే.సత్యనారాయణ
సమీప అభ్యర్థి : రసమయిబాలకిషన్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 96,773
మెజార్టీ : 32,365

31. హుజూరాబాద్
అభ్యర్థి : పాడికౌశిక్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ఈటెల రాజేందర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 80,333
మెజార్టీ : 16,873

32. హుస్నాబాద్
అభ్యర్థి : పొన్నంప్రభాకర్
సమీప అభ్యర్థి : ఒడితెల సతీష్‌బాబు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,00,955
మెజార్టీ : 19,344

33. సిద్దిపేట
అభ్యర్థి : టి.హారీశ్‌రావు
సమీప అభ్యర్థి : పూజల హరికృష్ణ
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,04,109
మెజార్టీ : 81,620

34. మెదక్
అభ్యర్థి : మైనంపల్లి రోహిత్‌రావు
సమీప అభ్యర్థి : పద్మాదేవేందర్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 87,126
మెజార్టీ : 10,157

35. నారాయణఖేడ్
అభ్యర్థి : పట్లోళ్ల సంజీవరెడ్డి
సమీప అభ్యర్థి : మహారెడ్డి భూపాల్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 90,281
మెజార్టీ : 5,766

36. అంధోల్ (ఎస్సీ)
అభ్యర్థి : దామోదర రాజనర్సింహ
సమీప అభ్యర్థి : చంటి క్రాంతి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,14,147
మెజార్టీ : 28,193

37. నర్సాపూర్
అభ్యర్థి : వి.సునీతారెడ్డి
సమీప అభ్యర్థి : ఆవుల రాజిరెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 88,410
మెజార్టీ : 8,855

38. జహీరాబాద్ ఎస్సీ
అభ్యర్థి : కె.మాణిక్యరావు
సమీప అభ్యర్థి : ఏ.చంద్రశేఖర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 96,913
మెజార్టీ : 13,310

39. సంగారెడ్డి
అభ్యర్థి : చింత ప్రభాకర్
సమీప అభ్యర్థి : జయప్రకాశ్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 82,614
మెజార్టీ : 9,297

40. పటాన్‌చెరు
అభ్యర్థి : గూడెం మహిపాల్‌రెడ్డి
సమీప అభ్యర్థి : కాటా శ్రీనివాస్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,05,387
మెజార్టీ : 7,091

41. దుబ్బాక
అభ్యర్థి : కొత్త ప్రభాకర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : రఘునందన్‌రావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 97,451
మెజార్టీ : 53,707

42. గజ్వేల్
అభ్యర్థి : కేసీఆర్
సమీప అభ్యర్థి : ఈటెల రాజేందర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,11,244
మెజార్టీ : 45,283

43. మేడ్చెల్
అభ్యర్థి : మల్లారెడ్డి
సమీప అభ్యర్థి : వజ్రేష్ యాదవ్
పోలైన ఓట్లు : 6,37,838
వచ్చిన ఓట్లు : 1,86,017
మెజార్టీ : 33,419

44. మల్కాజిగిరి
అభ్యర్థి : మర్రి రాజశేఖరరెడ్డి
సమీప అభ్యర్థి : మైనంపల్లి హనుమంతురావు
పోలైన ఓట్లు : 4,88,807
వచ్చిన ఓట్లు : 1,25,049
మెజార్టీ : 49,530

45. కుత్బుల్లాపూర్
అభ్యర్థి : కేపీ వివేకానందా
సమీప అభ్యర్థి : కూన శ్రీశైలం గౌడ్
పోలైన ఓట్లు : 6,99,042
వచ్చిన ఓట్లు : 1,87,999
మెజార్టీ : 85,576

46. కూకట్‌పల్లి
అభ్యర్థి : మాధవరం కృష్ణారావు
సమీప అభ్యర్థి : బండి రమేష్
పోలైన ఓట్లు : 4,64,807
వచ్చిన ఓట్లు : 1,35,635
మెజార్టీ : 70,387

47. ఉప్పల్
అభ్యర్థి : బండారి లక్ష్మారెడ్డి
సమీప అభ్యర్థి : ఎం.పరమేశ్వర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 5,29,396
వచ్చిన ఓట్లు :
మెజార్టీ : 49,030

48. ఇబ్రహీంపట్నం
అభ్యర్థి : మల్‌రెడ్డి రంగారెడ్డి
సమీప అభ్యర్థి : మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
పోలైన ఓట్లు : 2,45,459
వచ్చిన ఓట్లు : 1,25,819
మెజార్టీ : 40,145

49. ఎల్‌బీ నగర్
అభ్యర్థి : డి.సుధీర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : సామ రంగారెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,11,380
మెజార్టీ : 22,305

50. మహేశ్వరం
అభ్యర్థి : సబితా ఇంద్రారెడ్డి
సమీప అభ్యర్థి : శ్రీరాములు
పోలైన ఓట్లు : 3,02,762
వచ్చిన ఓట్లు : 99,391
మెజార్టీ : 26,158

51. రాజేంద్రనగర్
అభ్యర్థి : ప్రకాశ్‌గౌడ్
సమీప అభ్యర్థి : తోకల శ్రీనివాస్‌రెడ్డి
పోలైన ఓట్లు : 3,24,917
వచ్చిన ఓట్లు : 1,21,283
మెజార్టీ : 32,305

52. శేర్‌లింగంపల్లి
అభ్యర్థి : అరెకపూడి గాంధీ
సమీప అభ్యర్థి : జగదీశ్వర్‌గౌడ్
పోలైన ఓట్లు : 3,57,074
వచ్చిన ఓట్లు : 1,56,577
మెజార్టీ : 46,647

53. చేవెళ్ల (ఎస్సీ)
అభ్యర్థి : కాలే యాదయ్య
సమీప అభ్యర్థి : భీం భారత్
పోలైన ఓట్లు : 1,94,343
వచ్చిన ఓట్లు : 75,483
మెజార్టీ : 502

54. పరిగి
అభ్యర్థి : రామ్మోహన్‌రెడ్డి
సమీప అభ్యర్థి : మహేశ్‌రెడ్డి
పోలైన ఓట్లు : 2,01,468
వచ్చిన ఓట్లు : 98,536
మెజార్టీ : 24,022

55. వికారాబాద్ (ఎస్సీ)
అభ్యర్థి : ప్రసాద్‌కుమార్
సమీప అభ్యర్థి : మెతుకు ఆనంద్
పోలైన ఓట్లు : 1,74,296
వచ్చిన ఓట్లు : 86,478
మెజార్టీ : 12,672

56. తాండూర్
అభ్యర్థి : మనోహర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : పైలెట్ రోహిత్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,73,754
వచ్చిన ఓట్లు : 84,662
మెజార్టీ : 6,543

57. ముషీరాబాద్
అభ్యర్థి : ముఠాగోపాల్
సమీప అభ్యర్థి : అంజన్‌కుమార్ యాదవ్
పోలైన ఓట్లు : 1,53,252
వచ్చిన ఓట్లు : 75,207
మెజార్టీ : 37,797

58. మలక్‌పేట్
అభ్యర్థి : అహ్మద్ మీన్ అబ్దుల్ బలాలా
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 6,37,838
వచ్చిన ఓట్లు : 1,86,017
మెజార్టీ : 33,419

59. అంబర్‌పేట్
అభ్యర్థి : కాలేరు వెంకటేశ్
సమీప అభ్యర్థి : కృష్ణయాదవ్
పోలైన ఓట్లు : 1,45,171
వచ్చిన ఓట్లు : 74,416
మెజార్టీ : 24,537

60. ఖైరతాబాద్
అభ్యర్థి : దానం నాగేందర్
సమీప అభ్యర్థి : విజయారెడ్డి
పోలైన ఓట్లు : 1,53,730
వచ్చిన ఓట్లు : 67,368
మెజార్టీ : 22,104

61.జూబ్లీహిల్స్
అభ్యర్థి : మాగంటి గోపినాథ్
సమీప అభ్యర్థి : మహమ్మద్ అజారుద్దీన్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 80328
మెజార్టీ : 17,300

62.సనత్‌నగర్
అభ్యర్థి : తలసాని శ్రీనివాస్‌యాదవ్
సమీప అభ్యర్థి : మర్రి శశిధర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,28,263
వచ్చిన ఓట్లు : 72,557
మెజార్టీ : 41,827

63. నాంపల్లి
అభ్యర్థి : మహ్మద్ మజిద్ హుస్సేన్
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 4,88,807
వచ్చిన ఓట్లు : 1,25,049
మెజార్టీ : 49,530

64. కార్వాన్
అభ్యర్థి : కేసీర్ మోహిద్దిన్
సమీప అభ్యర్థి : అమర్‌సింగ్
పోలైన ఓట్లు : 1,75,865
వచ్చిన ఓట్లు : 83,388
మెజార్టీ : 83,388

65. గోషామాల్
అభ్యర్థి : రాజాసింగ్
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 5,29,396
వచ్చిన ఓట్లు :
మెజార్టీ : 49,030

66. చార్మినార్
అభ్యర్థి : మిర్ జుల్ఫికర్ అలీ
సమీప అభ్యర్థి : మేఘరాణి అగర్వాల్
పోలైన ఓట్లు : 226117
వచ్చిన ఓట్లు : 89451
మెజార్టీ : 67025

67. చంద్రాయన్‌గుట్ట
అభ్యర్థి : అక్బరుద్దీన్ ఓవైసీ
సమీప అభ్యర్థి : సీతారామ్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,53,771
వచ్చిన ఓట్లు : 99776
మెజార్టీ : 81663

68. యాకుత్‌పుర
అభ్యర్థి : జాఫర్ హుస్సేన్
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 316666
వచ్చిన ఓట్లు : 36174
మెజార్టీ : 2130

69. బహదూర్‌పుర
అభ్యర్థి : మహ్మద్ ముబీన్
సమీప అభ్యర్థి : ఇనాయత్ అలీ
పోలైన ఓట్లు : 1,42,446
వచ్చిన ఓట్లు : 89,451
మెజార్టీ : 67,025

70. సికింద్రాబాద్
అభ్యర్థి : పద్మారావు
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 2,62,517
వచ్చిన ఓట్లు : 78,223
మెజార్టీ : 45,240

71 సికింద్రాబాద్ కంటోన్మెంట్ (ఎస్సీ)
అభ్యర్థి : లాస్య నందిత
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 1,24,064
వచ్చిన ఓట్లు : 58 911
మెజార్టీ : 17,164

72. కొడంగల్
అభ్యర్థి : రేవంత్‌రెడ్డి
సమీప అభ్యర్థి : నరేందర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,93,940
వచ్చిన ఓట్లు : 1,07,429
మెజార్టీ : 32,532

73. నారాయణపేట్
అభ్యర్థి : పర్ణికారెడ్డి
సమీప అభ్యర్థి : రాజేందర్ రెడ్డి
పోలైన ఓట్లు : 1,81,708
వచ్చిన ఓట్లు : 84,005
మెజార్టీ : 7,950

74. మహబూబ్‌నగర్
అభ్యర్థి : శ్రీనివాస్ రెడ్డి
సమీప అభ్యర్థి : లక్ష్మారెడ్డి
పోలైన ఓట్లు : 178,069
వచ్చిన ఓట్లు : 87,227
మెజార్టీ : 18,738

75. జడ్చర్ల
అభ్యర్థి : అనిరుధ్‌రెడ్డి
సమీప అభ్యర్థి : లక్ష్మారెడ్డి
పోలైన ఓట్లు : 1,79,652
వచ్చిన ఓట్లు : 89,826
మెజార్టీ : 18,000

76. దేవరకద్ర
అభ్యర్థి : మధుసుధన్‌రెడ్డి
సమీప అభ్యర్థి : వెంకటేశ్వర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 194,543
వచ్చిన ఓట్లు : 97,271
మెజార్టీ : 500

77. మక్తల్ (కాంగ్రెస్)
అభ్యర్థి : శ్రీహరి
సమీప అభ్యర్థి : చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
పోలైన ఓట్లు : 178,069
వచ్చిన ఓట్లు : 74,914
మెజార్టీ : 17,525

78. వనపర్తి
అభ్యర్థి : మేఘారెడ్డి
సమీప అభ్యర్థి : నిరంజన్‌రెడ్డి
పోలైన ఓట్లు : 2,10,739
వచ్చిన ఓట్లు : 1,05,459
మెజార్టీ : 24,200

79. గద్వాల్
అభ్యర్థి : కృష్ణమోహన్‌రెడ్డి
సమీప అభ్యర్థి : సరిత
పోలైన ఓట్లు : 2,13,283
వచ్చిన ఓట్లు : 93,720
మెజార్టీ : 7,631

80. అలంపూర్ (ఎస్సీ)
అభ్యర్థి : విజయుడు
సమీప అభ్యర్థి : సంపత్ కుమార్
పోలైన ఓట్లు : 1,96,307
వచ్చిన ఓట్లు : 1,06,660
మెజార్టీ : 27,173

81. నాగర్‌కర్నూల్
అభ్యర్థి : రాజేష్ రెడ్డి
సమీప అభ్యర్థి : మర్రి జనార్ధన్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,83,098
వచ్చిన ఓట్లు : 86,479
మెజార్టీ : 5431

82. అచ్చంపేట్ (ఎస్సీ)
అభ్యర్థి : వంశీకృష్ణ
సమీప అభ్యర్థి : బాలరాజ్
పోలైన ఓట్లు : 1,93,765
వచ్చిన ఓట్లు : 1,15,337
మెజార్టీ : 49,676

83. కల్వకుర్తి
అభ్యర్థి : కసిరెడ్డి నారాయణరెడ్డి
సమీప అభ్యర్థి : తల్లోజు ఆచారి
పోలైన ఓట్లు : 2,01,285
వచ్చిన ఓట్లు : 75,508
మెజార్టీ : 5,089

84. షాద్‌నగర్
అభ్యర్థి : వీర్లపల్లి శంకర్
సమీప అభ్యర్థి : అంజయ్యయాదవ్
పోలైన ఓట్లు : 1,94,017
వచ్చిన ఓట్లు : 76,947
మెజార్టీ : 6,562

85. కొల్లాపూర్ (కాంగ్రెస్)


అభ్యర్థి : జూపల్లి కృష్ణారెడ్డి
సమీప అభ్యర్థి: హర్షవర్ధన్ రెడ్డి
పోలైన ఓట్లు : 1,90,669
వచ్చిన ఓట్లు : 91,853
మెజార్టీ : 28,981

86. దేవరకొండ (ఎస్టీ)(కాంగ్రెస్)


అభ్యర్థి : బాలునాయక్
సమీప అభ్యర్థి: రవీంద్రకుమార్
పోలైన ఓట్లు : 213881
వచ్చిన ఓట్లు : 111344
మెజార్టీ : 30021

87. నాగార్జునసాగర్ (కాంగ్రెస్)


అభ్యర్థి : జయ్‌వీర్‌రెడ్డి
సమీప అభ్యర్థి: నోముల భగత్
పోలైన ఓట్లు : 202,210
వచ్చిన ఓట్లు :1,19,831
మెజార్టీ : 45849

88. మిర్యాలగూడ(కాంగ్రెస్)


అభ్యర్థి :బత్తుల లక్ష్మారెడ్డి
సమీప అభ్యర్థి: నల్లమోతు భాస్కరరావు
పోలైన ఓట్లు : 1,91,235
వచ్చిన ఓట్లు : 1.11963
మెజార్టీ : 48684

89. హుజూర్‌నగర్ (కాంగ్రెస్)


అభ్యర్థి : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
సమీప అభ్యర్థి: శానంపూడి సైదిరెడ్డి
పోలైన ఓట్లు : 213702
వచ్చిన ఓట్లు : 116707
మెజార్టీ : 44888

90. కోదాడ (కాంగ్రెస్)


అభ్యర్థి : ఉత్తమ్ పద్మావతి
సమీప అభ్యర్థి: బొల్లం మల్లయ్యయాదవ్
పోలైన ఓట్లు : 206377
వచ్చిన ఓట్లు : 125783
మెజార్టీ : 58679

91.సూర్యాపేట్ (బీఆర్ఎస్)


అభ్యర్థి : జగదీశ్‌రెడ్డి
సమీప అభ్యర్థి: దామోదర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 230564
వచ్చిన ఓట్లు :75136
మెజార్టీ :4605

92. నల్లగొండ (కాంగ్రెస్)


అభ్యర్థి : కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
సమీప అభ్యర్థి: కంచర్ల భూపాల్‌రెడ్డి
పోలైన ఓట్లు :204137
వచ్చిన ఓట్లు : 107405
మెజార్టీ :54332

93. మునుగోడు (కాంగ్రెస్)


అభ్యర్థి :కె. రాజగోపాల్‌రెడ్డి
సమీప అభ్యర్థి:కె. ప్రభాకర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 231197
వచ్చిన ఓట్లు : 118781
మెజార్టీ : 40138

94. భువనగిరి (కాంగ్రెస్)


అభ్యర్థి : కంభం అనిల్‌కుమార్‌రెడ్డి
సమీప అభ్యర్థి: పైళ్ల శేఖర్‌రెడ్డి
పోలైన ఓట్లు :196077
వచ్చిన ఓట్లు : 102744
మెజార్టీ : 26,202

95.నకిరేకల్ (కాంగ్రెస్)


అభ్యర్థి :వేములవీరేశం
సమీప అభ్యర్థి:చిరుమర్తి లింగయ్య
పోలైన ఓట్లు : 201747
వచ్చిన ఓట్లు :1,32,185
మెజార్టీ : 67,849

96. తుంగతుర్తి (ఎస్సీ)(కాంగ్రెస్)


అభ్యర్థి : మందుల సామేల్
సమీప అభ్యర్థి: గాదరి కిశోర్‌కుమార్
పోలైన ఓట్లు : 225237
వచ్చిన ఓట్లు : 129535
మెజార్టీ : 50194

97. ఆలేర్ (కాంగ్రెస్)


అభ్యర్థి :బీర్ల అయిలయ్య
సమీప అభ్యర్థి: గొంగిడిసునీత
పోలైన ఓట్లు : 212102
వచ్చిన ఓట్లు : 122140
మెజార్టీ : 49636

98. జనగాం


అభ్యర్థి : రాజేశ్వర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ప్రతాప్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 98,975
మెజార్టీ : 15,783

99. ఘన్‌పూర్ స్టేషన్ (ఎస్సీ)


అభ్యర్థి : కడియం శ్రీహరి
సమీప అభ్యర్థి : ఇందిర
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,01,696
మెజార్టీ : 7779

100. పాలకుర్తి


అభ్యర్థి : యశస్వినీరెడ్డి
సమీప అభ్యర్థి : దయాకర్‌రావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,24,234
మెజార్టీ : 47,149

101 డోర్నకల్ (ఎస్టీ)


అభ్యర్థి : రామచంద్రునాయక్
సమీప అభ్యర్థి : రెడ్యానాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,15,587
మెజార్టీ : 53,131

102. మహబూబాబాద్ (ఎస్టీ)


అభ్యర్థి : మురళీనాయక్
సమీప అభ్యర్థి : శంకర్‌నాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,16,644
మెజార్టీ : 50,172

103. నర్సంపేట్


అభ్యర్థి : మాధవరెడ్డి
సమీప అభ్యర్థి : సుదర్శన్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,04,185
మెజార్టీ : 1,4185

104. పర్కాల


అభ్యర్థి : ప్రకాశ్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ధర్మారెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,573
మెజార్టీ : 7,941

105. వరంగల్ పశ్చిమ


అభ్యర్థి : కొండా సురేఖ
సమీప అభ్యర్థి : ప్రదీప్‌కుమార్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66,725
మెజార్టీ : 15,040

106. వరంగల్ తూర్పు


అభ్యర్థి : రాజేందర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : వినయ్‌భాస్కర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,648
మెజార్టీ :15,337

107. వర్ధన్నపేట్ (ఎస్సీ)


అభ్యర్థి : నాగరాజు
సమీప అభ్యర్థి : అరూరి రమేశ్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,06,696
మెజార్టీ : 19458

108. భూపాలపల్లి


అభ్యర్థి : సత్యనారాయణరావు
సమీప అభ్యర్థి : వెంకటరమణారెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,23,116
మెజార్టీ : 52,699

109.ములుగు (ఎస్టీ)


అభ్యర్థి : సీతక్క
సమీప అభ్యర్థి : నాగజ్యోతి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,02,267
మెజార్టీ : 33,700

110. పినపాక (ఎస్టీ)


అభ్యర్థి : వెంకటేశ్వర్లు
సమీప అభ్యర్థి : కాంతారావు
పోలైన ఓట్లు : 158978
వచ్చిన ఓట్లు : 90510
మెజార్టీ : 34506

111. ఇల్లందు (ఎస్టీ)


అభ్యర్థి : కోరం కనకయ్య
సమీప అభ్యర్థి : బానోత్ హరిప్రియ
పోలైన ఓట్లు : 1,74,904
వచ్చిన ఓట్లు : 1,06,734
మెజార్టీ : 55,718

112. ఖమ్మం


అభ్యర్థి : టీ.నాగేశ్వరరావు
సమీప అభ్యర్థి : అజయ్‌కుమార్
పోలైన ఓట్లు : 23,6224
వచ్చిన ఓట్లు : 1,36,061
మెజార్టీ : 49,381

113. పాలేరు


అభ్యర్థి : పి. శ్రీనివాసరెడ్డి
సమీప అభ్యర్థి : ఉపేందర్ రెడ్డి
పోలైన ఓట్లు : 2,15,969
వచ్చిన ఓట్లు : 12,7820
మెజార్టీ : 56,650

114. మధిర (ఎస్సీ)



అభ్యర్థి : భట్టి విక్రమార్క
సమీప అభ్యర్థి : లింగాల కమల్‌రాజ్
పోలైన ఓట్లు : 1,96,419
వచ్చిన ఓట్లు : 1,08,970
మెజార్టీ : 35,452

115. వైరా (ఎస్టీ)


అభ్యర్థి : రాందాస్ నాయక్
సమీప అభ్యర్థి : మదన్‌లాల్
పోలైన ఓట్లు : 1,69,457
వచ్చిన ఓట్లు : 93,913
మెజార్టీ : 33,050

116.సత్తుపల్లి (ఎస్సీ)


అభ్యర్థి : మట్టా రాగమయి
సమీప అభ్యర్థి : వెంకటవీరయ్య
పోలైన ఓట్లు : 2,12,605
వచ్చిన ఓట్లు : 1,09,449
మెజార్టీ : 18,475

117. కొత్తగూడెం



అభ్యర్థి : సాంబశివరావు
సమీప అభ్యర్థి : జలగం వెంకట్రావ్
పోలైన ఓట్లు : 18,6347
వచ్చిన ఓట్లు : 79,155
మెజార్టీ : 26,184

118. అశ్వరావ్‌పేట (ఎస్టీ)


అభ్యర్థి : ఆదినారాయణ
సమీప అభ్యర్థి : మెచ్చా నాగేశ్వరరావు
పోలైన ఓట్లు : 1,35,497
వచ్చిన ఓట్లు : 74,420
మెజార్టీ : 28,457

119. భద్రాచలం (ఎస్టీ)


అభ్యర్థి : తెల్లం వెంకట్రావు
సమీప అభ్యర్థి : వీరయ్య
పోలైన ఓట్లు : 1,17,447
వచ్చిన ఓట్లు : 52,912
మెజార్టీ : 5,755



బీఆర్ఎస్‌కు నిరుద్యోగుల వాత

ఎన్నికల్లో హామీ ఇచ్చినా అమలు కాని 'భృతి'

- ఉద్యోగాల భర్తీని పట్టించుకోని ప్రభుత్వం
- టీఎస్‌పీఎస్సీ తీరుపై అసంతృప్తి
- ప్రశ్నాపత్రాల లీకేజీతో ఇబ్బందులు
- కాంగ్రెస్‌వైపు మొగ్గిన యువత



నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

'ఒక్కొక్కరికీ నెలకు రూ.3,016 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తాం.'అంటూ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. ఆ పార్టీ మ్యానిఫెస్టోలోనూ ప్రకటించారు. ఎన్నికల్లో మామీ ఇచ్చినా ఐదేండ్లలోనూ నిరుద్యోగ భృతిని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదు. దీంతో నిరుద్యోగుల్లో ఈ ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. అయితే ఈ ఎన్నికల సందర్భంగానైనా నిరుద్యోగుల కోసం బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఏదో ఒక హామీ ఇస్తారని ఆశించారు. కానీ అందులోనూ వారి ఊసే ఎత్తలేదు. నిరుద్యోగులు, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలనే ప్రస్తావించలేదు. దీంతో బీఆర్ఎస్ తీరు పట్ల నిరుద్యోగులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మోసం చేసిందన్న అభిప్రాయానికి వచ్చారు. అదును కోసం ఎదురుచూసిన నిరుద్యోగులు ఈ ఎన్నికల్లో ప్రతీకారం తీర్చుకున్నారు. కాంగ్రెస్‌కు అండగా నిలిచి బీఆర్ఎస్‌ను ఓడించడంలో కీలకపాత్ర పోషించారు. కాంగ్రెస్ గెలిచిన అన్ని నియోజకవర్గాల్లోనూ ఇది స్పష్టంగా కనిపించింది. బీఆర్ఎస్‌ను ఓడించాలంటూ ఓయూ జేఏసీ నేతలు, యువజన సంఘాలు గ్రామగ్రామాన తిరిగి ప్రచారం చేశాయి. జాగో తెలంగాణ పేరుతో నిరుద్యోగ చైతన్య బస్సుయాత్రను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. బీఆర్ఎస్ ఇచ్చే డబ్బు, మద్యానికి ఓటు వేస్తే తమ జీవితాలు ఆగమవుతున్నాయని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఇది ప్రజలను ఆలోచింపచేసింది. అందుకే అటు నిరుద్యోగులు, ఇటు ఉద్యోగులు, సంక్షేమ పథకాలు అందుకున్న ప్రజలు సైతం బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్‌కు ఓటేశారు. అందుకే అధికార పార్టీ ఓటమిని చవిచూసింది.

(ఫైల్)

కొలువులు రాక మానసిక వేదన

నీళ్లు, నిధులు, నియామకాలు అన్న నినాదం పేరుతో తెలంగాణ ఉద్యమం సాగింది. ప్రత్యేక రాష్ట్రం వస్తే అందరికీ ఉద్యోగాలు వస్తాయని యువకులు ఆ ఉద్యమంల్లో పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎంతో మంది ఆత్మబలిదానాలు చేశారు. తెలంగాణ వచ్చినా బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయమే తెలంగాణలోనూ జరిగిందన్న అభిప్రాయానికి నిరుద్యోగులొచ్చారు. ఇంకోవైపు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) వ్యవహరించిన తీరు నిరుద్యోగుల్లో ఆగ్రహానికి కారణంగా ఉన్నది. ప్రశ్నాపత్రాల లీకేజీ, రాతపరీక్షలు రద్దు కావడం, వాయిదా పడడం వంటి కారణాలతో నిరుద్యోగులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా మొదటిసారి, హైకోర్టు ఆదేశాలతో రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ రాతపరీక్షలు వాయిదా పడ్డాయి. గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలను కూడా టీఎస్‌పీఎస్సీ, ఎన్నికల కారణంగా డీఎస్సీ రాతపరీక్షలను విద్యాశాఖ వాయిదా వేశాయి. దీంతో జీవితాలు నాశనమయ్యాయన్న అభిప్రాయానికి నిరుద్యోగులు బలంగా వచ్చారు. ఒకవైపు విలువైన సమయం, ఇంకోవైపు డబ్బు వృధా అయ్యాయన్న మానసిక ఆవేదనకు వచ్చారు. ఎన్నికల్లో నిరుద్యోగుల అంశం కీలకంగా పనిచేసింది. అధికారంలోకి వస్తే టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తామంటూ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు 1.60 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని ప్రకటించారు. ఇంకోవైపు పరీక్షలు వాయిదా పడడంతో మనస్థాపానికి గురైన ప్రవళిక ఆత్మహత్య సంచలనమైంది. ప్రేమకారణంతోనే ఆత్మహత్యకు పాల్పడిందనీ, గ్రూప్స్ పరీక్షలకు దరఖాస్తు చేయలేదంటూ మంత్రి కేటీఆర్ ప్రకటించి అభాసుపాలయ్యారు. ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించింది. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తామని హామీ ఇచ్చింది. అందుకే నిరుద్యోగులు ఎక్కువ మంది కాంగ్రెస్ వైపు మొగ్గుచూపారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ గెలుపులో కీలక భూమిక పోషించారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు 44,646 ఓట్లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజక వర్గం నుంచి పోటీచేసిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు విషయం తెలిసిందే.ఆయనకు 44,646 ఓట్లు వచ్చాయి. రాష్ట్రంలో బీఎస్పీ అభ్యర్థులకు మొత్తం 3,21,048(1.37 శాతం) ఓట్లు రావటం విశేషం. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తన ప్రచారానికి ఎన్ని ఆటంకాలు సృష్టించినా..బహుజన వాదాన్ని ప్రజల్లోకి తీసుకుపోవటం వల్లనే ఆ మాత్రం ఓట్లు వచ్చాయని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.మరో పక్క డబ్బు, మద్యంతోపాటు ప్రభుత్వ యంత్రాంగం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కదిలికలపై కేంద్రీకరించి స్వేచ్ఛగా ప్రజలను కలవకుండా చేశారని వారు ఆరోపిస్తున్నారు.

8 స్థానాల్లో బీజేపీ గెలుపు

- 68 నియోజకవర్గాల్లో డిపాజిట్ గల్లంతు
- ప్రభావం చూపని జనసేన..ఆదరించని సెటిలర్లు
- కూకట్‌పల్లిలో మినహా మిగతా చోట్ల 4వేల లోపే
- అన్నిచోట్లా డిపాజిట్ గల్లంతు
- గెలుస్తారనుకున్నోళ్ల ఓటమి..అంచనా లేనోళ్ల గెలుపు
- కామారెడ్డిలో వెంకటరమణారెడ్డి గెలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఎనిమిది స్థానాల్లో గెలుపొందింది. రాష్ట్రంలో 20కిపైగా సీట్లు వస్తాయనీ, తద్వారా కింగ్‌మేకర్ పాత్ర పోషించాలనే ఆశ ఆదిలోనే ఆవిరైంది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ ఊహించిందేమీ జరగలేదు. బెంగాల్‌లో మమతాబెనర్జీపై సువేందు సర్కారును ప్రయోగించినట్టే ఇక్కడ సీఎం కేసీఆర్‌పై ఈటలను బీజేపీ ఎక్కుపెట్టింది. కానీ, అది బూమరాంగ్ అయింది. సీఎం కేసీఆర్ చేతిలో 45031 ఓట్ల భారీ తేడాతో ఈటల ఓటమి చవిచూశారు. తన సొంత నియోజకవర్గమైన హుజురాబాద్‌లో తగిన ప్రచారం చేసుకోకపోవడంతో ఆయన అక్కడా 16 వేల పైచిలుకు ఓట్లతో పరాజయం పాలయ్యారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థి కృష్ణయాదవ్ ఓడిపోయారు. ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్‌లో గట్టెక్కలేకపోయారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ అధిష్టానం వద్ద పట్టుబట్టిమరీ తన అనుచరుడు పూసరాజుకు ముషీరాబాద్ సీటును ఇప్పించుకున్నాడు. కానీ, గెలిపించుకోలేకపోయాడు. అధిష్టానం విజయం సాధిస్తారని భావించిన నేతలంతా ఓడిపోయారు. ఊహించని నేతలు గెలిచారు. కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌ను, టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డిలను వెనక్కి తోచి బీజేపీ అభ్యర్థి కె.వెంకటరమణారెడ్డి సంచలన విజయం సాధించారు. బీజేపీ గెలిచిన ఎనిమిది స్థానాల్లో ఒక్క ఆదిలాబాద్ జిల్లాలోనే నాలుగున్నాయి. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టి రెండేండ్లుగా ఆ పార్టీ పనిచేసినప్పటికీ ఆ స్థానాల్లో ఒక్కటి కూడా గెలవలేదు. ఎస్సీ వర్గీకరణను చూపెట్టి మందకృష్ణ మాదిగతో విశ్వరూపసభ పెట్టించి దళితుల ఓట్లు పొందాలనే ఆశ నెరవేరలేదు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో కమలం పార్టీ ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయింది. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు తామే ప్రత్యామ్నాయం అని ప్రచారం చేసిన ఆ పార్టీని తెలంగాణ ప్రజలు నమ్మలేదు. బీసీని సీఎం చేస్తామన్న మాటల్ని విశ్వసించలేదు. మొత్తం 68 స్థానాల్లో ఆ పార్టీ డిపాజిట్లను కోల్పోయింది. అమిత్‌షా 11 నియోజకవర్గాల్లో ప్రచారం చేయగా ఎక్కడ కూడా గెలవలేదు. మోడీ ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో రెండు చోట్లనే (కామారెడ్డి, నిర్మల్)లో విజయం సాధించింది. యోగి ఆదిత్యనాథ్ 8 నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారు. అందులో సిర్పూర్, గోషామహల్ స్థానాల్లోనే గెలిచింది. నడ్డా ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో చాలా చోట్ల ఆ పార్టీకి డిపాజిట్ దక్కలేదు. కేంద్ర మంత్రులు, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఇతర రాష్ట్రాల నేతలు ప్రచారం చేసిన చోట ఆ పార్టీకి ఆశించిన ఓట్లు రాలలేదు. రాష్ట్రంలో మొత్తం 111 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 68 నియోజకవర్గాల్లో డిపాజిట్లను కోల్పోయింది. అయితే, బీజేపీ బలం గత ఎన్నికలతో పోలిస్తే పెరిగింది. 2018 ముందస్తు ఎన్నికల్లో 7.1 శాతం ఓట్లను పొందిన ఆ పార్టీ ప్రస్తుత ఎన్నికల్లో 13.90 శాతం ఓట్ల సాధించి మూడోస్థానంలో నిలిచింది. జనసేనతో పొత్తు పెట్టుకుని ఏపీ సెటిలర్ల ఓట్లు దక్కించుకోవాలనే ఎత్తుగడ పారలేదు. పైగా, జనసేనకు కేటాయించిన సీట్లలో ఎక్కడ కూడా డిపాజిట్ దక్కలేదు. ఒక్క కూకట్‌పల్లి నియోజకవర్గంలోనే ఆ పార్టీ అభ్యర్థి అత్యధికంగా 39711 ఓట్లు సాధించారు. మిగతా ఏడు నియోజకవర్గాల్లో 4080 ఓట్లను మించలేదు.

నోటాకు 1,71,885 ఓట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నన్ ఆఫ్ ది ఎబో (నోటా) కు 1,71,885 ఓట్లు పోలయ్యాయి. పోటీ చేసిన అభ్యర్థుల్లో తమకు ఎవరు నచ్చని సందర్భంలో నోటాకు ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజక వర్గాల్లో అత్యధికంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 4,079 ఓట్లు నోటాకు పోల్ కాగా, అత్యల్పంగా ఆలేరు నియోజకవర్గంలో 73 ఓట్లు మాత్రమే పోల్ అయినట్టు ఎన్నికల సంఘం తెలిపింది. 500 ఓట్ల లోపు అదిలాబాద్, హుస్నాబాద్‌లలో నోటాకు ఓట్లు పోల్ కాగా శేరిలింగంపల్లి, వర్ధన్నపేట, మేడ్చల్ నోయోజకవర్గాల్లో మూడు వేలకు పైగా ఓట్లు పోలయ్యాయి. రెండు వేలకు పైగా ఉప్పల్, సిర్పూర్, పటాన్‌చెరు, పాలకుర్తి, నిజామాబాద్ రూరల్, అచ్చంపేట, ఆలంపూర్, బెల్లంపల్లి, బోథ్, ధర్మపురి, దుబ్బాక, ఖానాపూర్, కొండంగల్, కూకట్ పల్లి, ఎల్బీనగర్, మహేశ్వరం, మల్కాజిగిరి,మొత్తం 17 స్థానాల్లో నోటాకు రెండు వేలకు పైగా ఓట్లు పోలయ్యాయి.

సాగర్ వద్ద హైడ్రామాకు తెర

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ డ్యామ్‌పై నాలుగు రోజుల హైడ్రామాకు తెరపడింది. డ్యాంను సీఆర్పీఎఫ్ బలగాలు ఆధీనంలోకి తీసుకున్నాయి. డ్యాంపై ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్రమంగా వేసిన కంచెను, భారీకేడ్లను ఆదివారం ఉదయం తొలగించారు. ప్రాజెక్ట్ పర్యవేక్షణ బాధ్యతలను కృష్ణా బోర్డు, కేంద్ర బలగాలకు అప్పగించడం, దానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు అంగీకరించిన నేపథ్యంలో డ్యామ్‌ను స్వాధీనం చేసుకున్నాయి. కుడి కాలువకు నీటి విడుదల కూడా బంద్ చేశారు.

వారసులు.. కుటుంబ సభ్యులు..

ఎన్నికల్లో గెలుపోటములు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు వెలువడ్డాయి. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టనున్నది. అయితే ఈ ఎన్నికల్లో కొన్ని చోట్ల ఒకే కుటుంబం నుంచి (అన్నా, తమ్ముళ్లు, మామా అల్లుళు ,, భార్యా భర్తలు)పలువురు బరిలో నిలవగా కొందరు ఓటమి, మరికొందరిని గెలుపు వరించింది.

కోమటిరెడ్డి బ్రదర్స్..

అసెంబ్లీ ఎన్నికల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ ఘన విజయం సాధించారు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ తరపున వీరు పోటీ చేశారు.మునుగోడులో రాజగోపాల్ రెడ్డి 21వేల మెజార్టీతో గెలుపొందగా, ఆయన అన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండలో 54వేలకు పైగా మెజార్టీతో భారీ విజయాన్ని అందుకున్నారు.

గడ్డం సోదరులు..

గడ్డం వినోద్, గడ్డం వివేక్ విజయం సాధించారు. వినోద్ బెల్లంపల్లి నియోజక వర్గం నుంచి ఆయన సోదరుడు వివేక్ చెన్నూరు అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ తరపున బరిలో దిగారు. ఇద్దరూ విజయం సాధించటం గమనార్హం.

భార్యాభర్తలు..

ఎన్నికల్లో భార్యభర్తలు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పద్మావతి రెడ్డి భారీ విజయాన్ని అందుకున్నారు. హుజూర్‌నగర్‌నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ నుంచి పోటీలో నిలిచిన ఆయన భార్య పద్మావతిరెడ్డి ఘన విజయం సాధించారు.

మామా అల్లుళ్లు..

మేడ్చల్ నియోజక వర్గం నుంచి మంత్రి మల్లారెడ్డి, మల్కాజిగిరిలో ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి బీఆర్ఎస్ తరపున పోటీ చేసి గెలుపొందారు.

కేసీఆర్..కేటీఆర్..

తండ్రికొడుకులు సీఎం కేసీఆర్, కేటీఆర్ పోటీలో ఈ సారి కూడా ఉన్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీ చేయగా కామారెడ్డిలో ఓటమి చవిచూశారు. గజ్వేల్‌లో గెలుపొందారు. కుమారుడు కేటీఆర్ సిరిసిల్లలో బరిలో దిగారు. భారీ మెజారిటీతో గెలుపొందారు.

మైనంపల్లి హనుమంతరావు, ఆయన కుమారుడు మైనంపల్లి రోహిత్ కాంగ్రెస్ తరపున బరిలోకి దిగారు.

మెదక్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన రోహిత్ గెలుపొందగా, మల్కాజిగిరి అసెంబ్లీ స్థానం నుంచి పోటీచేసిన మైనంపల్లి హనుమంతరావు ఓటమి పాలయ్యారు.

ఓడిన బంధువులు..

వరంగల్ తూర్పు అసెంబ్లీ స్థానం నుంచి ఎర్రబెల్లి ప్రదీప్‌కుమార్ బీజేపీ తరపున పోటీలో నిలిచారు. ఆయన సోదరుడు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరపున బరిలో నిలిచారు. ఇద్దరూ ఓటమి పాలయ్యారు.

అత్త..అల్లుడు..

మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి బీఆర్ఎస్ తరపున బాల్కొండ అసెంబ్లీ స్థానం నుంచి బరిలో ఉండగా..ఆయన మేనత్త అన్నపూర్ణమ్మ బీజేపీ తరపున బరిలో నిలిచారు. చివరకు వేముల ప్రశాంత్‌రెడ్డి విజయం సాధించారు.